# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ ఆదివారం 19 జనవరి 2025

సంపుటి: 14, సంచిక: 290 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


### ఈ నెల 20న అమెరికా అధ్యక్షుడిగా
## ట్రంప్ ప్రమాణస్వీకారం
### 40 ఏళ్ల తర్వాత వేదిక మార్పు!



**న్యూఢిల్లీ జనవరి 18 (నిఘా న్యూస్):** అమెరికా 47వ అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఈ నెల 20న సోమవారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆయనతో పాటు ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సైతం

..మిగతా 2లో



### తెలంగాణలో టీడీపీని బలోపేతం
నారా లోకేశ్

2

# తెలంగాణ బీజేపీ... అధ్యక్ష రేసులో ఈటల

### బీజేపీ అధ్యక్షుడి అర్హతకు ఆర్ఎస్ఎస్ బ్యాక్ గ్రౌండ్ అవసరం లేదు



- స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ ఒంటరి పోరు
- మెట్రో రైల్ రెండవ దశకు కేంద్ర సాయం అందుతుంది
- పసుపు బోర్డు తమ వల్లే అన్న కాంగ్రెస్ నేతలను ఈడ్చి కొట్టాలి
- డైనింగ్ టేబుల్‌పై బీఆర్ఎస్ నిర్ణయాలు జరుగుతాయి
- ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం
- వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత
- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్ జనవరి 18(నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఏడు నెలలుగా జీహెచ్ఎంసీ పరిధిలోని వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత ఉందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తే, అదే విధానాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోందని విమర్శించారు. చెరువుల కబ్జాను అరికట్టే చట్టం గతంలో కూడా ఉందని, పాత చట్టానికే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అని పేరు పెట్టిందన్నారు. మెట్రో రెండో దశకు కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తుందని అది తమ బాధ్యత అని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క భాజపాకు మాత్రమే ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీపై కేంద్ర మంత్రి, టీ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ ఒంటరి గానే పోటీ చేస్తోందని

..మిగతా 2లో



### 65 లక్షల మందికి
## ఆస్తిహక్కు కార్డులు

- 65 లక్షల ఆస్తి హక్కు కార్డులు పంపిణీ చేసిన ప్రధాని
- గ్రామాల్లో ప్రజల వద్ద లక్షలాది రూపాయలు విలువ చేసే ఆస్తి ఉంది
- కానీ వారి వద్ద ఆ ఆస్తి పత్రాలు లేవు
- ఆస్తి హక్కులతో భరోసా వస్తుందన్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ జనవరి 18 (నిఘా న్యూస్):** ప్రధాని నరేంద్ర మోడీ శనివారం సుమారు 65 లక్షల ఆస్తి హక్కు కార్డులు పంపిణీ చేశారు. అవి ఆర్థిక కార్యకలాపాలను పెంపొందిస్తాయని, దారిద్య నిర్మూలనకు దోహదం చేస్తాయని ప్రధాని మోడీ ప్రకటించారు. ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా లబ్దిదారులు కొంత మందితో మాట్లాడారు. ఈ పథకం రుణాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడానికి తోడ్పడుతుందని ఆయన చెప్పారు. పది రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, మిజోరామ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లోని 50 వేల పైచిలుకు గ్రామాల్లో లబ్దిదారులకు ఈ ఆస్తి కార్డులు పంపిణీ చేశారు.'శనివారం 65 లక్షల కార్డుల పంపిణీ దృష్టా గ్రామాల్లోని సుమారు 2.24 కోట్ల మంది లబ్దిదారుల వద్ద ఇప్పుడు స్వామిత్వ ఆస్తి కార్డులు ఉంటాయి' అని ప్రధాని తెలిపారు. 'ఆస్తి హక్కులు ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సవాల్. కొన్ని ఏళ్ల క్రితం ఐక్యరాజ్య సమితి (యుఎన్) ఒక సర్వే నిర్వహించింది. పలు దేశాల్లో ఆస్తి

..మిగతా 2లో

# సింగపూర్ మంత్రితో రేవంత్ విస్తృత చర్చలు



### మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో సీఎం రేవంత్ భేటీ
#### తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చ

**హైదరాబాద్ జనవరి 18(నిఘా న్యూస్):** సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ అయింది. తెలంగాణతో వివిధ రంగాలలో సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంపై ఈ సందర్భంగా చర్చలు జరిపారు. ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణకు పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వివరించారు. ప్రధానంగా నగరాలు, పట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటి వనరుల నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, స్పోర్ట్స్, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగాలకు ఉన్న అనుకూలతలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వానికి సహకారం అందించేందుకు సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హైయిన్ సానుకూలంగా

..మిగతా 2లో



### ఎస్‌టీటీ డేటా సెంటర్ భారీ పెట్టుబడి
రూ.3,500 కోట్ల పెట్టుబడికి శ్రీధర్‌బాబు సమక్షంలో ఒప్పందం

2

### నదుల అనుసంధానంతోనే
## కరువు దూరం

- బనకచర్ల ద్వారా గోదావరి నీటిని తరలింపు
- ఏపీకి పోలవరం ప్రాజెక్ట్ జీవనాడి
- మైదుకూరు పర్యటనలో సీఎం చంద్రబాబు



**కడప జనవరి 18 (నిఘా న్యూస్):** నదుల అనుసంధానంతోనే కరవు రహిత రాష్ట్రం సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఏపీ జీవనాడి అని చెప్పారు. గోదావరి నీటిని రాయలసీమకు తరలిస్తామని అన్నారు. కడప జిల్లా మైదుకూరులో శనివారం సీఎం చంద్రబాబు పర్యటించారు. 'స్వేచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. రెండు సంవత్సరాల్లో పోలవరం పూర్తి చేస్తామని చెప్పారు. రాయలసీమ రైతులు మీసం తిప్పేలా చేస్తామని అన్నారు. బనకచర్లకు నీళ్లు

..మిగతా 2లో

### కడప స్టీల్ ప్లాంట్ ...
## కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ త్వరలో పూర్తి
- మైదుకూరులో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ ప్రారంభం
- లోకేశ్‌ను డిప్యూటి సీఎం చేయాలంటూ శ్రీనివాసరెడ్డి ప్రతిపాదన

2

# పరిశుభ్రత జీవితంలో భాగం కావాలి: పవన్

### స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పవన్ కళ్యాణ్



**గుంటూరు జనవరి 18(నిఘా న్యూస్):** స్వచ్ఛత అన్నది జీవితంలో భాగం కావాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. 'స్వచ్ఛంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పవన్ కళ్యాణ్ సూచించారు. ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని పవన్ కళ్యాణ్ తెలిపారు. నంబూరులో శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. పారిశుధ్య వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. కంపోస్ట్ యంత్రాలను పవన్ కళ్యాణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... పరిశుభ్రత కల్చర్ అవ్వాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన అని చెప్పారు. చెత్త ఎక్కడపడితే

..మిగతా 2లో



### ఉగాది నుంచి సినిమా
## గద్దర్ అవార్డుల పంపిణీ
- సినిమా నిర్మాణంలో ప్రపంచ గమ్యస్థానంగా హైదరాబాద్
- అవార్డుల కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2

### ఆర్జీకర్ హత్యాచార కేసులో...
## సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చిన సీబీఐ



**కోల్‌కతా జనవరి 18 (నిఘా న్యూస్):** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం జరిగిన కేసులో సీల్దాలోని సీబీఐ కోర్టు శనివారం తీర్పు ఇచ్చింది. పోలీస్ వాలంటీర్ అయిన నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా నిర్ధారించింది. కోర్టులో ప్రవేశపెట్టిన నిందితుడిని ఉద్దేశించి 'నీకు శిక్ష పడాలి' అని న్యాయమూర్తి అన్నారు. శిక్షలను సోమవారం ఖరారు చేస్తామని తెలిపారు. కాగా, గత ఏడాది ఆగస్టు 9న ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ, ఆసుపత్రిలో రాత్రి విధుల్లో ఉన్న 31 ఏళ్ల జూనియర్ డాక్టర్‌పై హత్యాచార సంఘటన జరిగింది. సివిల్ వాలంటీర్ సంజయ్ రాయ్‌ను

..మిగతా 2లో



### సిద్దరామయ్య ఆస్తులకు
## ఈడీ అటాచ్

2



## పరిశుభ్రత జీవితంలో భాగం కావాలి: పవన్

**మొదటి పేజీ తరువాయి...**

అక్కడ పడేయకూడదని అన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించవచ్చు అని పవన్ కల్యాణ్ తెలిపారు. పరిశుభ్రత ప్రాధాన్యత కరోనా సమయంలో అందరికీ తెలిసి వచ్చిందన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచటం అనేది ఏ ఒక్కరి వల్లో అయ్యేది కాదన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని చెప్పారు. పరిశుభ్రత మన జీవితంలో భాగం కావాలని చంద్రబాబు ఆకాంక్షించారని అన్నారు. వెంటనే అద్భుతాలు ఆశించలేమని.. కానీ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పవన్ కల్యాణ్ తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో మొక్కలు నాటారు. పరిశుభ్రత ప్రాధాన్యత కరోనా సమయంలో అందరికీ తెలిసి వచ్చింది. పరిసరాలను శుభ్రంగా ఉంచటం అనేది ఏ ఒక్కరి వల్లో అయ్యేది కాదు అందరూ బాధ్యత తీసుకోవాలి. పరిశుభ్రత మన జీవితంలో భాగం కావాలని చంద్రబాబు ఆకాంక్ష. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అనేది తేలికైన విషయం కాదు. వెంటనే అద్భుతాలు ఆశించలేం కానీ, ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పవన్ అన్నారు.

## తెలంగాణలో టీడీపీని బలోపేతం: నారా లోకేశ్

**హైదరాబాద్ జనవరి 18 (నిఘా న్యూస్):** తెలంగాణలో టీడీపికి ఇంకా ఎనలేని ఆదరణ ఉందని, త్వరలోనే టీడీపీకి పూర్వ వైభవం తేస్తామని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీని మళ్లీ విస్తరిస్తామని, ఈ దిశగా చర్చలు జరుపుతున్నామన్నారు. త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నారా లోకేశ్ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో 1.6 లక్షల మంది టీడీపీ సభ్యత్వం తీసుకున్నారని, పార్టీపై తెలంగాణ ప్రజలకు ప్రేమ, ఆశ ఉందంటూ వ్యాఖ్యానించారు. ఇక్కడ పార్టీని బలోపేతం చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. తెలంగాణలో టీడీపీపై ప్రజలకు ఎంతో ప్రేమ ఉన్నదని, స్వచ్ఛందంగా 1.6 లక్షల మంది సభ్యత్వాలు పొందడమే దానికి ఉదాహరణ అని చెప్పారు. తమకు ఇక్కడ ఒక్క ఎమ్మెల్యే కూడా లేక పోయినా ఇంతమంది సభ్యత్వం తీసుకున్నారని వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఇక్కడ కూడా పార్టీ కార్యకలాపాలు ప్రారంభిస్తామన్నారు.

### ఈ నెల 20న అమెరికా అధ్యక్షుడిగా

## ట్రంప్ ప్రమాణస్వీకారం

**మొదటి పేజీ తరువాయి...**

ప్రమాణస్వీకారం చేస్తారు. యూఎస్ కాపిటల్ ఈ కార్యక్రమానికి వేదిక కానున్నది. ట్రంప్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రెండు బైబిల్స్‌ను ఉపయోగించబోతున్నట్లు సమాచారం. ఇందులో ఓ బిబైల్‌ను ఆయనకు తల్లి బహుమతిగా ఇచ్చింది. ట్రంప్ 1955లో న్యూయార్క్‌లోని జమైకాలోని సండే చర్చిల్ స్కూల్ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన సందర్భంలో బైబిల్‌ను గిఫ్ట్ ఇచ్చారు. ఇక రెండో బైబిల్ గురించి చెప్పాలంటే.. ఆ బైబిల్‌ను లింక్ లింకన్ బైబిల్‌గా పిలుస్తారు. అమెరికా తొలి అధ్యక్షుడు అబ్రహం లింకన్ 1861లో అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం సమయంలో ఆ బిబైల్‌ను ఉపయోగించారు. అయితే, ఈ బిబైల్‌ను ఇప్పటి వరకు మూడు సార్లు మాత్రమే ఉపయోగించారు. అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా రెండుసార్లు అదే బైబిల్‌తో ప్రమాణస్వీకారం చేశారు. అలాగే, 2017లో డోనాల్డ్ ట్రంప్ మూడోసారి ఈ బైబిల్‌పై ప్రమాణ స్వీకారం చేశారు. ఉపాధ్యక్షుడిగా ప్రమాణం చేయనున్న జేడీ వాన్స్ సైతం ప్రమాణస్వీకారం సందర్భంగా తనకు తల్లి ఇచ్చిన బైబిల్‌ను ఉపయోగించనున్నారు. ఆయన అమ్మమ్మ బైబిల్‌ను తల్లికి ఇవ్వగా.. ఆ బైబిల్‌ను ఫ్యామిలీ బైబిల్‌గా పిలుస్తారు. ఇదిలా ఉండగా.. ట్రంప్ ఈ సారి భిన్నంగా ప్రమాణస్వీకారం వేదికగా మార్పు చేశారు. దాదాపు 40 సంవత్సరాల తర్వాత.. రోటుండాలో జరుగనున్నది. ఈ మేరకు కార్యక్రమానికి ఏర్పాట్లు సిద్ధం చేశారు. ప్రస్తుతం వాషింగ్టన్‌లో భారీగా చలి ఉన్నది. ఈ క్రమంలో రోటుండా సముదాయం లోపల వెచ్చటి వాతావరణంలో ట్రంప్ ప్రమాణం చేయనున్నారు. వాస్తవానికి అమెరికా అధ్యక్షుడు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని క్యాపిటల్ భవనం పశ్చిమ భాగంలో నేషనల్ మాల్, జాతీయ చిహ్నాల ఎదుట.. వేలాది మంది మధ్య ప్రమాణస్వీకారం జరిగేది. ఈ సారి చలి తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో క్యాపిటల్ భవనం లోపల ఉండే రోటుండా సముదాయంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నెల 20న వాషింగ్టన్‌లో దాదాపు మైనస్ 11 డిగ్రీలు ఉంటుందని అంచనా. ఈ క్రమంలో దాదాపు 1985 తర్వాత ప్రమాణస్వీకారోత్సవం రోటుండాలో నిర్వహిస్తున్నారు. ఇంతకు ముందు రోనాల్డ్ రీగన్ చలి కారణంగా రోటుండాలో ప్రమాణస్వీకారం చేశారు. రోనాల్డ్ రీగన్ తరహాలోనే తాను సైతం రోటుండాలో ప్రమాణ స్వీకార ప్రసంగం చేయనున్నట్లు ట్రంప్ ప్రకటించారు.

### ఆర్జీకర్ హత్యాచార కేసులో...

## సంజయ్ రాజ్‌ను దోషిగా తేల్చిన సీబీఐ

**మొదటి పేజీ తరువాయి...**

ప్రధాన నిందితుడిగా పోలీసులు గుర్తించారు. ఆగస్ట్ 10న అతడ్ని అరెస్ట్ చేశారు. కలకతా హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసు దర్యాప్తును సీబీఐ చేపట్టింది. ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్‌ను కూడా సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. మరోవైపు దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తిన ఈ కేసులో 120 మంది సాక్షులను సీబీఐ విచారించింది. నిందితుడికి మరణశిక్ష విధించాలని కోర్టులో వాదించింది. జనవరి 9న ఈ కేసులో వాదనలు పూర్తయ్యాయి. దీంతో సీల్దాలోని సీబీఐ కోర్టు శనివారం తీర్పు ఇచ్చింది. నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా నిర్ధారించింది. సోమవారం శిక్షలు ఖరారు చేస్తామని కోర్టు వెల్లడించింది.

## సిద్దరామయ్య ఆస్తులకు ఈడి అటాచ్

**న్యూఢిల్లీ జనవరి 18(నిఘా న్యూస్):** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై ఈడి దాడికి దిగింది. సిద్ధరామయ్య, ఇతరులకు చెందిన దాదాపు రూ.300 కోట్ల విలువైన 140 యూనిట్లకు పైగా స్థిరాస్తులను స్వాధీనం చేసుకున్నట్లు ఈడి తెలిపింది. మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) భూ కేటా యింపుల్లో జరిగిన అవతవకలపై మనీలాండరింగ్ విచారణలో భాగంగా శుక్రవారం అర్ధరాత్రి ఈడి దాడికి దిగడం గమనార్హం. స్వాధీనం చేసుకున్న ఆస్తులను రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఏజెంట్లుగా పనిచేస్తున్న వివధ వ్యక్తుల పేరిట రిజిస్టర్ అయినట్లు ఈడి ఓ ప్రకటనలో తెలిపింది.

# కడప స్టీల్ ప్లాంట్... కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ త్వరలో పూర్తి



**కడప జనవరి 18 (నిఘా న్యూస్):** ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కోసం పని చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. తరతరాలుగా వస్తున్న అలవాట్లు త్వరగా పోవు. మంచి అలవాట్లు పాటించేందుకు చాలా సమయం పడుతుంది. చెడు ఆలోచనలు, చెడు పనులు చేయకుండా మన మైండ్‌ను నిత్యం మనమే కంట్రోల్ చేయాలి. ఇల్లు, పరిసరాలు బాగుంటేనే మంచి ఆలోచనలు వస్తాయి. ఆహ్లాదకర వాతావరణం ఉంటేనే ఏదైనా సాధించగలం. పని ప్రాంతాన్ని కూడా అందరూ శుభ్రంగా ఉంచుకోవాలని సీఎం సూచించారు. 'స్వచ్ఛ ఆంధ్ర' కోసం అందరూ కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. కడప జిల్లా మైదుకూరులో 'స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్'ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. 'మన దేశం పరిశుభ్రంగా ఉండాలని గాంధీజీ తపించారు. ప్రధాని మోదీ సారథ్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టాం. పారిశుద్ధ్య సాధన దిశగా దేశ ప్రజలంతా చేతులు కలపాలి. జపాన్‌లో రోడ్లు కూడా ఎంతో పరిశుభ్రంగా ఉంటాయి. అక్కడ కాగితం కూడా జేబులో పెట్టుకుని ఇంట్లోని చెత్తబుట్టలో వేస్తారు. మనం మాత్రం ఇంట్లో ఉండే చెత్తను రోడ్డుపై పోస్తున్నాం. ఆరోజు మేం ఇచ్చిన నివేదిక మేరకు స్వచ్ఛభారత్ కార్పొరేషన్ తెచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర కోసం సేవకులుగా పనిచేస్తామని చాలా మంది వచ్చారు. సమాజహితం కోసం కష్టపడేవారిని మనమంతా గుర్తించాలి. మైదుకూరులో సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టాం అని అన్నారు. ఇదిలావుంటే విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌పై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రి లోకేశ్‌ని ఏపీ ఉప ముఖ్యమంత్రిగా ప్రమోట్ చేయాలని శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మైదుకూరు సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఆయన కోరారు. రాష్ట్రాభివృద్ధి కోసం లోకేశ్ చేస్తున్న కృషిని గుర్తించాలని ముఖ్యమంత్రిని అభ్యర్థించారు. అన్ని రకాలుగా యువతను ప్రోత్సహించే విధంగా ఐటీ, పారిశ్రామిక రంగాలకు చెందిన అనేక పరిశ్రమలను ఏపీకి తెచ్చేందుకు లోకేశ్ విశేష కృషి చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో పార్టీకి, యువతకు భరోసా ఇవ్వాలంటే లోకేశ్‌ను డిప్యూటీ సీఎంగా ప్రమోట్ చేయాలంటూ సీఎం చంద్రబాబు ఎదుట శ్రీనివాసరెడ్డి ప్రతిపాదనలు పెట్టారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ నదుల అనుసంధానం ద్వారా కరవు రహిత రాష్ట్రంగా ఆంధప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు ఏపీ జీవనాడని, రెండేళ్లల్లో దాన్ని పూర్తి చేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. రాయలసీమకు గోదావరి నీటిని తీసుకువస్తామని, సీమ రైతులు మీసం తిప్పేలా చేస్తానని సీఎం చెప్పారు. వేంకటేశ్వరస్వామి పాదాల వరకూ గోదావరి నీటిని తీసుకువస్తామని, బనకచర్లకు నీళ్లు తీసుకురావడం తన జీవిత ఆశయమని చంద్రబాబు చెప్పుకొచ్చారు. కడప స్టీల్ ప్లాంట్ ,కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ త్వరలోనే పూర్తి చేసి ఉపాధి అవకాశాలు పెంచుతామని హామీ ఇచ్చారు. జనవరి చివరికల్లా వాట్సాప్ గవరెన్స్ తీసుకొస్తామని, గండికోటను టూరిజం హబ్‌గా చేస్తామని తెలిపారు.

### తెలంగాణ బీజేపీ...

# అధ్యక్ష రేసులో ఈటల

**మొదటి పేజీ తరువాయి...**

ఆయన స్పష్టం చేశారు. అలాగే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి నియామకంపైన కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అధ్యక్షుడిగా ఎంపిక కావాలంటే తప్పకుండా ఆర్ఎస్ఎస్ బ్యాక్ గ్రౌండ్ ఉండాల్సిన అవసరం లేదని చెప్పారు. రెండుసార్లు బీజేపీ క్రియాశీలక సభ్యత్వం ఉన్న చాలు లేదా రెండుసార్లు బీజేపీ గుర్తుపై పోటీ చేసినా సరిపోతుందని క్లారిటీ ఇచ్చారు. మేడ్చల్ ఎంపీ ఈటల రాజేందర్ బీజేపీ అధ్యక్ష రేసులో ఉంటారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అధిష్ఠానమే నిర్ణయిస్తుందని, హైకమాండ్ డెసిషనే ఫైనల్ అని తేల్చి చెప్పారు. కేసీఆర్ తర్వాత బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎవరో అందరికి తెలుసని, అదే బీజేపీ తర్వాత అధ్యక్షుడు ఎవరో బీఆర్ఎస్ చెప్పగలదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో నిర్ణయాలు డైనింగ్ టేబుల్ పై జరుగుతాయని ఎద్దేవా చేసిన కిషన్ రెడ్డి, బీజేపీలో అలా కాదని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నాడని అసలు రేవంత్ రెడ్డి చెబితే ఢిల్లీ ప్రజలకు కాంగ్రెస్‌కు ఓటేస్తారా అని నిలదీశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు. ఉచితాలకు బీజేపీ వ్యతిరేకం కాదని, కానీ ప్రజలను మోసం చేయకుండా రాష్ట్ర ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని హామీలు ఇవ్వాలని సూచించారు. అలా కాకుండా అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని దివాలా తీయించే పరిస్థితులు తీసుకురావొద్దని సూచించారు. ఇక, నిజామాబాద్ లో కాంగ్రెస్ వల్లే జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు అయ్యిందన్న కాంగ్రెస్ నాయకులను ఈడ్చి కొట్టాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు కిషన్ రెడ్డి.

# సెమీకండక్టర్ పరిశ్రమలో కీలక అడుగు

### సింగపూర్ పర్యటనలో పారిశ్రామికవేత్తలతో శ్రీధర్ బాబు చర్చలు

**హైదరాబాద్ జనవరి 18(నిఘా న్యూస్):** సెమీకండక్టర్ పరిశ్రమలో కీలక పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ మరో ముందడుగు వేసింది. తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఆధునిక మౌలిక సదుపాయాలు, అనుకూల మైన విధానాలు సింగపూర్ పారిశ్రామికవేత్తలను ఆకర్షించాయి. ఈ భాగస్వామ్యం తెలుగు రాష్ట్రానికి కొత్త ఉద్యోగాల కల్పనతో పాటు, ఆర్థికాభివృద్ధికి సహాయపడే అవకాశం ఉంది. ÷మీకండక్టర్ పరిశ్రమను రాష్ట్రానికి తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలు భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహద పడనున్నాయి. హైదరాబాద్ ను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడంలో ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించనుంది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు సింగపూర్‌లో సెమీకండక్టర్ పరిశ్రమ అసోసియేషన్ (ఎస్ఎస్ఐఏ)తో ప్రత్యేక రౌండ్ టేబుల్ చర్చ నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ సంస్థలు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎస్ఎస్ఐఏ ఛైర్మన్ బ్రియాన్ టాన్, వైస్ ఛైర్మన్ టాన్ యూ కాంగ్, సెక్రటరీ సి.ఎస్.చుహ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు. చర్చల్లో రాష్ట్రంలో సెమీకండక్టర్ పరిశ్రమ స్థాపనకు అందుబాటులో ఉన్న అనుకూలమైన పరిస్థితులను మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక వాతావరణం, ప్రపంచ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందించే సహకారం ప్రోత్సాహకాలను వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా సెమీకండక్టర్ పరిశ్రమ వేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో, తెలంగాణ రాష్ట్రం కీలకమైన కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆహ్వానానికి ఎఎస్ఐఏ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. ÷మీకండక్టర్ల పరిశ్రమల పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించారు. ఈ ఏడాది చివర్లో సింగపూర్ నుంచి తమ ప్రతినిధుల బృందం హైదరాబాద్‌ను సందర్శించి, పరిశీలన జరుపుతారని తెలిపారు.

### అమలు కానీ హామీలపై

# ఢిల్లీలో పచ్చి అబద్ధాలు

### తెలంగాణలా ఢిల్లీ ప్రజలను మోసం చేయాలని కుట్ర : మాజీ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్ జనవరి 18(నిఘా న్యూస్):** ఇచ్చిన హామీలు అమలు చేశామని ఢిల్లీకి వెళ్లి అబద్ధాలు ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఎన్నికల సమయంలో తెలంగాణ ఎలాగైతే మోసం చేశారో అలాగే ఢిల్లీ ప్రజలను కూడా మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తామని అధికారంలోకి వచ్చిన మీకు చిరు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం దురదృష్టకరమని అన్నారు. నాలుగు నెలలుగా పంచాయతీ కార్మికులు, మూడు నెలలుగా ఉద్యోగులు, నెల గడిచినా మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు వేతనాలు అందక వెతలు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్, ఏపీఓలు ఇలా వేల మంది చిరు ఉద్యోగులు జీతాలు ఇవ్వాలని ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకున్న దయనీయ పరిస్థితి నెలకొందని అన్నారు. దాదాపు అన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. నెలలు గడిచినా వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారమై, అప్పుల పాలవుతున్నారని తెలిపారు. కండ్లు కాయలు కేసులా జీతాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. కుర్చీ కాపాడుకోవడం కోసం ఢిల్లీకి చక్కర్లు కొట్టడం, విదేశాలకు వెళ్లి వేల కోట్ల పెట్టుబడులు తెస్తున్నామనే డబ్బా ప్రచారం చేసుకోవడం మానేసి పాలనపై దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటికైనా చిరు ఉద్యోగులందరికీ సకాలంలో వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### ఉగాది నుంచి సినిమా

# గద్దర్ అవార్డుల పంపిణీ

**హైదరాబాద్ జనవరి 18(నిఘా న్యూస్):** ఈ ఏడాది ఉగాది నుంచి గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది, అందుకు తగిన విధంగా కమిటీ సభ్యులు, అధికారులు వేగంగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన గద్దర్ అవార్డుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగు భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాలను గుర్తించి, ప్రశంసిస్తూ అవార్డులు అందజేయనున్నట్టు తెలిపారు. జాతీయ సమైక్యత, ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక, విద్యా, సామాజిక ఔచిత్యం కలిగిన అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, మానవతా విలువలతో కూడిన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో అవార్డులు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అవార్డుల కోసం లోగోతో సహా విధి విధానాలు, నియమ, నిబంధనల పై కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జాతీయస్థాయి కార్యక్రమాల తరహాలో నిర్వహించాలని డిప్యూటీ సీఎం సూచించారు. కల్చరల్ ఐకాన్ గద్దర్ ప్రతిదీ పెంచేలా అవార్డుల లోగోలు రూపొందించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. సినిమా నిర్మాణంలో హైదరాబాద్‌ను ప్రపంచ గమ్యస్థానంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత పది సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని పరిపాలించిన వారు చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేశారు. అవార్డుల పంపిణీ జరగలేదని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో సినిమాల నిర్మాణాన్ని ప్రోత్సహించే అవార్డులను ప్రతి ఏటా అందజేయాలని నిర్ణయించి గద్దర్ తెలంగాణ సినిమా అవార్డులు ఈ ఉగాది నుంచి ప్రతి సంవత్సరం ఇవనున్నట్టు తెలిపారు. ఫీచర్ ఫిల్మ్ లు, బాలల చిత్రాలు, తెలుగు సినిమాపై పుస్తకాలు వంటి వివిధ విభాగాల కింద అవార్డులు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. అవార్డులలో నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం కూడా అందచేస్తారు. గద్దర్ అవార్డుకు సంబంధించి లోగోను కూడా రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు, ఎండీ డాక్టర్ హరీశ్, ఈడీ కిషోర్‌బాబు, కమిటీ చైర్మన్ బీ. నర్సింగ్‌రావు, కమిటీ సభ్యులు జయసుధ, తమ్మారెడ్డి భరద్వాజ్, హరీశ్ శంకర్, వందేమాతరం శ్రీనివాస్, గుమ్మడి వెన్నెల, అల్లాణి శ్రీధర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

### 65 లక్షల మందికి

## ఆస్తిహక్కు కార్డులు

**మొదటి పేజీ తరువాయి...**

హక్కులకు సంబంధించిన చట్టబద్ధ పత్రాలు జనం వద్ద లేవని ఆ సర్వే వెల్లడించింది. దారిద్య నిర్మూలనకు ఆస్తి హక్కులు ముఖ్యం అని యుఎన్ స్పష్టం చేసింది' అని మోడీ తెలియజేశారు. గ్రామాల్లో ఆస్తి ఒక 'వ్యర్థ మూలధనం' అని, దానితో ప్రజలు ఏమీ చేయలేరని, వారి ఆదాయం పెంపునకు అది తోడ్పడదని ప్రముఖ ఆర్థికవేత్త ఒకరు అభిప్రాయం వ్యక్తం చేశారని ప్రధాని చెప్పారు. 'భారత్‌పై ఈ సవాల్ ప్రభావం పడింది. గ్రామాల్లో ప్రజల వద్ద లక్షలాది రూపాయలు విలువ చేసే ఆస్తి ఉంది, కానీ వారి వద్ద ఆ ఆస్తి పత్రాలు లేవు. వివాదాలు ఉన్నాయి, ఆస్తులు లాక్కున్నారు, తుదకు బ్యాంకులు సైతం దానిపై రుణాలు ఇవ్వడం లేదని ఆయన వివరించారు. 'పూర్వపు ప్రభుత్వాలు దాని గురించి ఏదైనా చేయడానికి చర్యలు తీసుకున్నాయి. కానీ అంతగా ఏదీ జరగలేదని ఆయన చెప్పారు. దళితులు, వెనుకబడిన తరగతులవారు, ఆదివాసీలు దీని వల్ల దారుణంగా నష్టపోయారని మోడీ తెలిపారు. 'చట్టబద్ధమైన ఆస్తి హక్కులు పొందిన తరువాత లక్షలాది మంది ప్రజలు రుణం తీసుకున్నారు. తమ వ్యాపారాలు ప్రారంభించేందుకు వారు ఈ డబ్బు ఉపయోగించు కున్నారు. వారిలో అనేక మంది రైతులు, వారికి ఈ ఆస్తి కార్డులు ఆర్థిక భద్రతకు గ్యారంటీ' అని మోడీ చెప్పారు. స్వమిత్వ, భూ ఆధార్ గ్రామాల అభివృద్ధికి పునాది అవుతాయని కూడా ప్రధాని మోడీ తెలిపారు. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ 'లలన్', సహాయ మంత్రి ఎస్పి సింగ్ భాఘెల్, కార్యదర్శి వివేక్ భరద్వాజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు సీఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు వర్చువల్‌గా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## సింగపూర్ మంత్రితో రేవంత్ విస్తృత చర్చలు

**మొదటి పేజీ తరువాయి...**

స్పందించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి వనరుల నిర్వహణ, తెలంగాణ ఎంచుకున్న సుస్థిర వృద్ధి ప్రణాళికలపై ఎక్కువ ఆసక్తి ప్రదర్శించారు. పలు ప్రాజెక్టుల్లో పరస్పరం కలిసి పని చేసేందుకు అంగీకరించారు. ఉమ్మడిగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, వాటిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక బృందాలను గుర్తించాలని నిర్ణయించారు. వివిధ రంగాల్లో సింగపూర్ అనుభవాలను పంచుకోవాలని, దేశంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న తెలంగాణలో సంయుక్తంగా చేపట్టే ప్రాజెక్టుల కార్యాచరణ వేగవంతం చేయాలని నిర్ణయించారు.

## ఎస్‌టీటీ డేటా సెంటర్ భారీ పెట్టుబడి

**హైదరాబాద్ జనవరి18(నిఘా న్యూస్):** తెలంగాణలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ఎస్‌టీటీ డేటా సెంటర్ ముందుకొచ్చింది. ఈ సంస్థ రూ.3,500 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. సింగపూర్‌లోని ఎస్‌టీటీ డేటా సెంటర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంవోయూపై ఎస్‌టీటీ సీఈవో బ్రూనో సంతకాలు చేశారు. ఇప్పటికే హైటెక్ సిటీలో ఓ డేటా సెంటర్ నిర్వహిస్తోన్న ఎస్‌టీటీ, ముచ్చర్ల మీర్‌ఖాన్‌పేట్‌లో మరో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఎస్‌టీటీ డేటా సెంటర్ సంస్థ నిర్ణయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ మారుతోందని హర్షం వ్యక్తం చేశారు.

## నదుల అనుసంధానంతోనే కరువు దూరం

**మొదటి పేజీ తరువాయి...**

తీసుకురావడం తన జీవితాశయమని ఉద్ఘాటించారు. వేంకటేశ్వరస్వామి పాదాల వరకు గోదావరి నీరు తీసుకువస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. నేను కూడా రాయలసీమ బిడ్డనే అని గుర్తుచేశారు. నదుల అనుసంధానంతోనే కరవు రహిత రాష్ట్రం సాధ్యమని తెలిపారు. కడప స్టీల్ ప్లాంట్ కూడా పూర్తి చేస్తామన్నారు. కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ పూర్తిచేసి ఉపాధి కల్పిస్తామని చెప్పారు. ఈ నెల చివర్లోనే వాట్సాప్ గవరెన్స్ తీసుకొస్తామని అన్నారు. గండికోటను టూరిజం హబ్‌గా చేస్తామని చెప్పారు. వైసీపీ పాలనలో ఐదేళ్ల పాలనలో ఏం జరిగిందో అందరూ చూశారని చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. రెండేళ్లలో పోలవరం పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. తెలుగు జాతి చరిత్ర ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఉండే ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. అనుక్షణం తెలుగువారి ఆత్మగౌరవం కోసం తపించిన నాయకుడని పేర్కొన్నారు. వైఎస్ఆర్ జిల్లా మైదుకూరులో నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి సభలో చంద్రబాబు పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రసంగించారు. 'ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు,తెలుగువారి ఆత్మగౌరవం. పేదవాడి గుండెల్లో తీపి జ్ఞాపకం. ప్రభుత్వం అంటే పాలకులు కాదు.. సేవకులని చెప్పిన ఏకైక నాయకుడు. పేదవాళ్లకు పక్కా ఇళ్లు నిర్మించింది ఎన్టీఆర్' అని చంద్రబాబు కొనియాడారు. 'ఈ నెలాఖరులో వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొస్తాం. ఏ పని కావాలన్నా ఒక మెసేజ్ పెడితే చాలు. మీ సమస్యల పరిష్కారానికి ఆఫీసులకు వెళ్లే పని లేదు. మీ ముందుకే వచ్చి సమస్యలు పరిష్కరించే ఏర్పాట్లు చేస్తున్నాం' అని చంద్రబాబు తెలిపారు.



మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా నూతన కౌన్సిల్ సభ్యులుగా ఇస్లావత్ హరి నాయక్ నియమితులైన సందర్భంగా చర్లపల్లి డివిజన్ సోనియా గాంధీ నగర్ కాలనీ నాయకులు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. కాలనీ గౌరవ అధ్యక్షులు మైలారం బాల్ నరసింహ కాలనీ గౌరవ అధ్యక్షులు తాండ్ర యాదగిరి, సోనియా గాంధీ నగర్ మాజీ అధ్యక్షులు పరుశరామ్ గౌడ్, కాలనీవాసులు సుంచు సాయినాథ్ తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

*-కాప్రా, జనవరి 18 (నిఘా న్యూస్):*

## కమ్మసేవా సంఘం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి



**కుత్బుల్లాపూర్, జనవరి 18 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదురుపల్లి చౌరస్తాలో కమ్మసేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొలను హన్మంత్ రెడ్డి, కొలను శ్రీనివాస్ రెడ్డి కమ్మసేవా సంఘం సభ్యులు బొడ్డు రవిశంకర్ రావు, మాజీ కౌన్సిలర్ బొబ్బ రంగారావు, ఎస్.వీరబాబు, సురేష్, వేణు, అమోగ నరేంద్ర, సురేంద్ర, శివరామ్ ప్రసాద్, సురేష్ బాబు, సాయి తులసి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**మేడ్చల్, జనవరి 18 (నిఘా న్యూస్):** మేడ్చల్ పట్టణంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆయన అభిమానులు, తెలుగుదేశం కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వాసు, శేఖర్ చౌదరి, సుధాకర్, భాస్కర్,రాంబాబు, మౌలానా, క్రిష్ణరెడ్డి, శ్రీనివాస్, శ్రీపాల్ గౌడ్,రాజేష్, సురేష్, అభిమానులు మేడ్చల్ మాజీ ఉపసర్పంచ్ నరసింహారెడ్డి, శేఖర్ గౌడ్, మధుకర్ యాదవ్, వెంకటేష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో కార్యాలయంలో స్వచ్ఛ దివస్




**శ్రీకాళహస్తి, జనవరి 18 (నిఘా న్యూస్):** స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి తహసీల్దార్ కార్యాలయం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొని కార్యాలయం పరిధిలోని ప్రాంగణము, పరిసర ప్రాంతాలను పరిశుభ్రపరిచారు. తహసీల్దార్ డి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతినెలా మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని నిర్వహించనునట్లు శ్రీకాళహస్తి తహసీల్దార్ తెలియజేశారు.

## హైమద్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**నిజాంపేట్, జనవరి 18 (నిఘా న్యూస్):** మునిగేపల్లి కాంగ్రెస్ నాయకులు పెద్ద హైమద్ మరణించిన విషయం తెలుసుకొని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. పెద్ద హైమద్ మా నాన్న మాజీ శాసనసభ్యులు పట్లోళ్ల కిష్టారెడ్డితో ఉండేవారని అతను లేక పోవడం బాధాకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సయ్యద్ వకీల్ రాధా కిషన్ సెట్ మిషికిన్ పటేల్ జింకల వెంకటేశం న్యాల కంటి కిషిన్ యండి ఇషాక్ ఇమ్రాన్ పటేల్ కుక్కల సంగమేష్ జింకల మాణిక్యం జింకల రమేష్ వజీద్ మల్లేష్ దార శ్రీను రమేష్ కిష్టయ్య ఎర్ర కిష్టయ్య గడ్డమీద బీరు గొండ కాశీరం మాసూద్ తదితరులు పాల్గొన్నారు.

# రామంతాపూర్ లో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



**రామంతపూర్, జనవరి 18 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను రాజకీయాలకు తావు లేకుండా అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం కార్పొరేటర్ బండారు శ్రీవాణితో కలిసి రామంతపూర్ డివిజన్ పరిధిలోని శాంతినగర్ లో రూ.40 లక్షల నిధులతో చేపడుతున్న వరద నీటి కాలువ పనులను, ప్రగతి నగర్ లో నిరూపయోగంగా వున్న స్థలాన్ని పార్కుగా అభివృద్ధి చేసి ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. రామంతపూర్ డివిజన్ లో 80 శాతం అభివృద్ధి పనులు పూర్తి చేశామని త్వరలోనే పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీజెపి అధ్యక్షులు బండారు వెంకట్ రావు, పసుల ప్రభాకర్ రెడ్డి, బిజెపి ప్రధాన కార్యదర్శులు సంకురి కుమార్ స్వామి, నారాయణ దాసు, పడిగం నగేష్, ప్రగతినగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎ. కృష్ణమూర్తి, ముఖ్య సలహాదారులు బి.వెంకట్ రెడ్డి, కోశాధికారి మురలీధర్, సంయుక్త కార్యదర్శి ప్రవీణ్, సభ్యులు వెంకటేశ్వరరావు, రాజగోపాల్, శ్రీకాంత్, ప్రభాకర్ యాదవ్, పరమేశ్వర్, వెంకట్ రెడ్డి, సత్యం, సాగర్, గంగాధర్, రమేష్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, చిన్నబాబు ఇంద్రసేనారెడ్డి, శాంతి నగర్ వాసులు రామ్ నరసయ్య, వీణ తదితరులు పాల్గొన్నారు.

# భగవన్నామ స్మరణతో శాశ్వత సంతోషం

### టీటీడీ ధర్మ ప్రచార నిర్వాహకులు డా.మల్లు వేంకటరెడ్డి



**ఎమ్మిగనూరు, జనవరి 18 (నిఘా న్యూస్):** ప్రాపంచిక మాయ నుండి శాశ్వతమైన ఆనందాన్ని కలిగించేది భగవంతుడి నామమేనని, అటువంటి భగవన్నామస్మరణ ప్రతిజీవి అలవరచుకోవలెనని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మండలం, రాళ్ళదొడ్డి గ్రామంలోని శివాలయం నందు గత ఐదు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిశాయి. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం మహాభారతం భగవద్గీతలపై డి.జగదీశ్ చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో విశ్వహిందు పరిషత్ ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, మురళి, నర్సన్న, సోమిరెడ్డి, అర్చకులు శ్రీరాములు యాదవ్, గొల్ల గోవిందు, డి.జి వీరన్న, చిన్న తిమ్మప్ప, సోమిరెడ్డి, బోయ వీరేసు, ఈశ్వరయ్య, బోయ వెంకటేశ్, బోయకాశిమన్న, వీరన్న, చిన్న తిమ్మప్ప, రామకృష్ణ, రమేష్, తిమ్మప్ప, పెద్ద తిమ్మప్ప, బోయశీను, వీరేశ్, కరుణాకర్ రెడ్డి, చెన్నారెడ్డి, భాస్కర్, రవికుమార్, ఈశ్వరయ్య, మూకి తిమ్మప్పతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు


### షాద్ నగర్ కమ్మ సేవా సమితి అధ్యక్షులు పాతూరి



**షాద్ నగర్, జనవరి 18 (నిఘా న్యూస్):** తెలుగు ప్రజల ఆరాధ్యుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా షాద్ నగర్, శేషయ్య నగర్ కమ్యూనిటీ హాల్ నందు కమ్మ సేవా సమితి అధ్యక్షులు పాతూరి వెంకటరావు ఆద్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా షాద్ నగర్ కమ్మ సేవా సమితి అధ్యక్షులు పాతూరి వేంకట రావు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆరాజ్య దైవం నందమూరి తారక రామారావు అని, ఆయన ఒక రాజకీయ ప్రభంజనం అన్నారు. బీసీలకు రాజకీయ చైతన్యం తో పాటు రిజర్వేషన్లకు నాంది పలికిన వ్యక్తి దేశంలో ఆయనే అని కొనియాడారు. పేదల కోసం రెండు రూపాయల కిలో బియ్యం ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుంది అని, భూమి ఉన్నంత కాలం ఆయన ప్రజల గుండెల్లో బ్రతికే ఉంటాడని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నందమూరి తారక రామారావుకి భారత రత్న ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు. ఈ విషయంలో ఆంధ్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు చొరవ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమ్మ సేవా సమితి నాయకులు పినపాక ప్రభాకర్, గుదే వసంత రావు, బండారుపల్లి నాగేశ్వర రావు, జొన్నలు గడ్డ శ్రీను, పాతూరి సత్యనారాయణ, మలినేని శ్రీను, గుదే మస్తాన్, నువ్వుల నగేశ్వర్ రావు, మక్కపాటి మల్లేశ్వర రావు, ఆలపాటి పూర్ణ, నాదెండ్ల బ్రహ్మయ్య, మన్నె విజయ్ కుమార్, గుత్తా కోటేశ్వర రావు, ఎర్రగుంట్ల శ్రీనివాస రావు, ఈదర సత్యనారాయణ, కిలారు రఘురాం, కూకుట్ల సత్యనారాయణ, కొత్త ప్రభాకర్, ఆలూరి శ్రీను, కొర్రపాటి శ్రీను, కొర్రపాటి వెంకట్ రావు, పోపురి పద్మారావు, ఎర్రగుంట్ల రాంబాబు, హనుమంతు రావు, సోమేష్, వైకుంఠ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కురుమ ఉద్యోగులు విద్యార్థుల తల రాతలు మార్చాలి

### జిల్లా అధ్యక్షులు కడారి అయిలన్న కురుమ



**కరీంనగర్, జనవరి 18 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా కురుమ సంఘంలో జిల్లా కురుమ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు ఈరల్ల విజయ్ కుమార్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇటీవల కరీంనగర్ జిల్లా అడహక్ కమిటీ జిల్లా అధ్యక్షులుగా కడారి అయిలన్న కురుమ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కర్రె రాజు కురుమలు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా సన్మానించారు. ఈ సందర్భంగా కడారి అయిలన్న కురుమ మాట్లాడుతూ కురుమ ఉద్యోగుల సంఘం, కురుమ సంఘానికి వెన్నెముక లాంటిదన్నారు. జిల్లాలోని కురుమ ప్రభుత్వోద్యోగులు అందరిని ఏకతాటిపై తీసుకొచ్చి సంఘాన్ని బలోపేతం చేయాలన్నారు. ఉద్యోగుల యొక్క సహాయ సహకారాలు కురుమ సమాజానికి అవసరమన్నారు. కురుమ ఉద్యోగులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు కావాలన్నారు. ఉద్యోగుల సంఘం బీద కురుమ విద్యార్థులకు చేదోడు వాదోడుగా ఉండి ప్రోత్సాహకాలు అందించాలన్నారు. అలాగే కురుమ విద్యార్థులకు చదువు వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించాలన్నారు. ఈ సమావేశంలో కురుమ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె రాజు కురుమ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బీర్ల బీరయ్య కురుమ, రాష్ట్ర కార్యదర్శి ఎల్కపెల్లి లచ్చయ్య కురుమ, జిల్లా సహాయ కార్యదర్శి మేకల నర్సయ్య కురుమ, జిల్లా కార్యవర్గ సభ్యులు పోలె గట్టయ్య కురుమ, పంచాయితీ కమిటి జిల్లా అధ్యక్షులు కోరె గట్టయ్య కురుమ, కురుమ యువత జిల్లా అధ్యక్షులు కర్రె అనిల్ కుమార్ కురుమ, చొప్పదండి నియోజక వర్గం కురుమ సంఘం అధ్యక్షులు ఒగ్గు మల్లేశం కురుమ, మాజీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అమ్రోజు భీమయ్య కురుమ, కురుమ ఉద్యోగ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల బీరయ్య కురుమ,జిల్లా కోశాధికారి గుంట రవిందర్ కురుమ, పంచాయితీ కమిటి జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లమ్మల కృష్ణం రాజు కురుమ, సంద శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బడి బయటి పిల్లలపై ఎంఈఓ స్పెషల్ డ్రైవ్






### 14 ఏళ్లలోపు పిల్లలకు ఉచిత నిర్బంధ తప్పనిసరి

**మేడ్చల్, జనవరి 18 (నిఘా న్యూస్):** మేడ్చల్ జిల్లా విద్యాధికారి విజయ కుమారి ఆదేశాల మేరకు మేడ్చల్ మండల విద్యాధికారి రంగాచారి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటుక బట్టీలు, పౌల్ట్రీ ఫామ్ లలో నివసిస్తున్న కుటుంబాల వద్దకు వెళ్లి చదువుకు దూరమై ఇంటి వద్ద ఉంటున్నటువంటి పిల్లలను బడిలో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రంగాచారి మాట్లాడుతూ 14 ఏళ్లలోపు పిల్లలకు ఉచిత నిర్బంధ తప్పనిసరి అని అన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం 14 ఏళ్లలోపు పిల్లలకు ప్రాథమిక ఉచిత నిర్బంధ విద్య అనేది తప్పనిసరి. అందులో భాగంగానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 6 నుండి 14 ఏళ్లలోపు పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను అమలు చేస్తున్నయని తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్ లో మండలంలోని మునీరాబాద్ గ్రామంలోని పౌల్ట్రీ ఫామ్ లో కొంతమంది బడి బయట పిల్లలను గుర్తించామని వాళ్లను స్థానిక ప్రాథమిక పాఠశాలలో చేర్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు మల్లేశ్, రాకేష్, బి.మల్లేశం, ఏం ఐ ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఐఐసీటీ డైరెక్టర్ తో ఉప్పల్ ఎమ్మెల్యే సమావేశం

### హబ్సిగూడ నుండి నాచారం వెళ్లే దారిలో రోడ్డు వెడల్పుకు సహకరించాలని వినతి



**హబ్సిగూడ, జనవరి 18 (నిఘా న్యూస్):** హబ్సిగూడలోని ఐఐటి లో డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో వారి కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమావేశమయ్యారు. ప్రధానంగా హబ్సిగూడ నుండి నాచారం వెళ్లే దారి లో ఇరువైపులా ఐఐసిటి ఇన్స్టిట్యూట్, ఐఐసిటి క్వార్టర్స్ ప్రహరీ గోడల వల్ల ప్రధాన రోడ్డు ఇక్కడికి రాగానే బాటల్ నెక్ గా మారి ప్రతిరోజు ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డైరెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. ఇదే విషయమై సంబంధిత అధికారుల నుండి క్లియరెన్స్ ఇప్పించి రోడ్డు వెడల్పు చేసేలా చూడాలని డైరెక్టర్ ను కోరడమైనది. ఐఐసిటి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే నుండి ఒక లెటర్ ఇవ్వమని కోరగా లెటర్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి అధికారులు సహకరించాలి

### బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు జల్లి శైలజ








**మేడ్చల్, జనవరి 18 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ నూతన అధ్యక్షురాలు గా జల్లి శైలజ(మాజీ జడ్పీటీసీ) గా ఎన్నికైన సందర్భంగా మున్సిపల్ కమిషనర్, ఎం.ఆర్.ఓ,మేడ్చల్ ఏసీపీ, సీఐని కలిశారు. ఈ సందర్భంగా అధికారులు వివిధ సమస్యలపై స్పందించాలని బిజెపి ఆధ్వర్యంలో చేసే ప్రజా కార్యక్రమాలకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి లవంగ శ్రీకాంత్,మేడ్చల్ మున్సిపాలిటీ బీజెవైఎం అధ్యక్షులు కానుకంటి వంశీ విజయ్ వంజరి,సర్వేశ్వర రెడ్డి, బీజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాగం అర్జున్,అవినాష్ చారీ, బొజ్జ వంశీ రెడ్డి,నర్సింగ్,వెంకటేష్,వేలూరి సంతోష్ గుప్త,జకట బాబు దాస్,పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## చిలుకానగర్ లో ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి



**చిలుకానగర్, జనవరి 18 (నిఘా న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని చిలుకానగర్ చౌరస్తాలో డివిజన్ సీనియర్ నాయకులు డాక్టర్ అంతగల్ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్ హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కందికంటి అశోక్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నటుడిగా నాయకుడిగా ఎన్టీఆర్ తనకు తానే సాటి అని చెప్పారు. పేదల కోసం ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తుచేశారు. ఎన్టీఆర్ తోనే తెలుగువారిలో రాజకీయ చైతన్యం వచ్చిందని అన్నారు. ఎన్టీఆర్ సాహసోపేతమైన పథకాలను అమలు చేశారని ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ ముందు, ఆ తర్వాత అనే విధంగా తెలుగు రాజకీయాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశోక్, తిక్క ప్రకాష్, ప్రతిభ, ఇమామ్ గోపాల్ రెడ్డి, శంకర్, అంజి గౌడ్, స్వామి, మల్లేషన్న, శంకర్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ ఆర్ట్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన కార్పొరేటర్



**హబ్సిగూడ, జనవరి 18 (నిఘా న్యూస్):** హబ్సిగూడ బ్రాంచ్ గ్లోబల్ ఆర్ట్ వారి హాయ్ బుడ్డీ ఎగ్జిబిషన్ ను ఉప్పల్ కార్పొరేటర్ మందముల రెడ్డి ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వివిధ పెయింటింగ్స్ ను నిర్వాహకులతో కలిసి పరిశీలించారు. చిన్నారులు వేసిన పెయింటింగ్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయని, కేవలం చదువు- మార్కులు మీద ఒత్తిడి తెచ్చే ఈ రోజుల్లో చిన్నారులు తమ కళను ఇలా ప్రదర్శించడం గొప్ప విషయం అని, ఇలాంటివి మరిన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని కార్పోరేటర్ రజితా రెడ్డి అభిప్రాయ పడ్డారు.

# ఘనంగా ఎన్ టీ ఆర్ వర్ధంతి వేడుకలు

### ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అభిమానుల రక్తదానం



**నంద్యాల, జనవరి 18 (నిఘా న్యూస్):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి, నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయం ఘనంగా శనివారం నిర్వహించారు. నంద్యాల పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి ఆదేశాల మేరకు నంద్యాల బొమ్మల సత్రంలోని ఎంపీ నివాసం నందు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కార్యాలయ ఇంచార్జి, మాజీ కౌన్సిలర్ నరహరి విశ్వనాథ రెడ్డి దినేష్ రెడ్డి, గణపం పుల్లారెడ్డి, అజయ్ సూరి, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయ్ కుమార్ కోడూరు సంజీవరెడ్డి బొమ్మిరెడ్డి, వార్డ్ ఇన్చార్జి శ్రీనివాస యాదవ్ పోలూరు నాగేశ్వరరెడ్డి, భగీరథ రెడ్డి, నాగేశ్వరనాయక్, శ్రీనివాస రావు, మనోజ్, కల్యాణ్, సాయి, హర్షవర్ధన్ రెడ్డి, హేమంత్ ,తేజ తదితరులు రక్తదానం చేశారు.

# మల్లాపూర్ లో ఎన్టీఆర్ 29వ వర్ధంతి



**మల్లాపూర్, జనవరి 18 (నిఘా న్యూస్):** తెలుగువారిలో రాజకీయ చైతన్యం తీసుకువచ్చి అణగారిన వర్గాలకు ఆరాధ్య దైవంగా నిలిచిన నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలుగుదేశం నాయకులు సుర్ణం రాజేష్ పేర్కొన్నారు. శనివారం స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని మల్లాపూర్ లో నిర్వహించారు. స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల వద్దకు పాలన తీసుకురావటానికి ఎన్టీఆర్ ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని చెప్పారు. ఇప్పటికీ ఎన్టీఆర్ పథకాలనే ప్రస్తుత ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. ఎన్టీఆర్ అంటే ఒక వర్సిటీ, తెలుగుజాతికి మార్గదర్శకమని అని చెప్పారు. ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనం, నవరసాలకు అలంకారమని తెలిపారు. పేదలకు ఉపయోగపడే పథకాలను ఎన్టీఆర్ ప్రవేశపెట్టారని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో విష్ణు నరేందర్ శివరాం ప్రసాద్ గుజ్జు శీను అంకుష్ బాయ్ మధుసూదన్ శ్రీనివాస్ గున్న గణేష్ శ్రీధర్ తదితరులు పాల్గొని ఎన్టీఆర్ కు ఘనంగా నివాళు లర్పించారు.

# నబిల్ కాలనీలో.. నాలా పనులు త్వరగా పూర్తి చేయాలి

### ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్



**పహాడీషరీఫ్, జనవరి 18 (నిఘా న్యూస్):** నబిల్ కాలనీలో జరుగుతున్న ఎస్ ఎన్ డీపి నాలా పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్ అధికారులకు సూచించారు. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని నబీల్ కాలనీలో జరుగుతున్నటువంటి నాలా పనులను మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్రామ్, మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్లా సాది, మహేశ్వరం ఎంఐఎం ఇన్చార్జ్ అహ్మద్ సాది, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రహమత్ బేగ్ మాట్లాడుతూ నవీన్ కాలంలో ప్రతి సంవత్సరం భారీ వర్షాల సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు అన్నారు. లక్షల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి అన్నారు. ఎస్ఎన్ డిపి నాలా పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోని, ప్రజల అందుబాటులోకి తేవాలని కోరారు. నాలా పనులు పూర్తయితే, ముంపు సమస్య నుండి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉమర్ బామ్, కౌన్సిలర్లు అహ్మద్ కసాది, హస్సన్ షా. మున్సిపల్ అధికారులు, ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.

# మాల మహానాడు జాతీయ అధ్యక్షుడిపై పోలీసులకు ఫిర్యాదు




**మహేశ్వరం, జనవరి 18 (నిఘా న్యూస్):** వర్గీకరణకు పోరాటం చేస్తున్న మందకృష్ణను హత్య చేస్తానని బహిరంగ ప్రకటన చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి పై కఠిన చర్యలు తీసుకోవాలని మహేశ్వరం పోలీస్ స్టేషన్ లో మహేశ్వరం మండల ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఎర్ర గణేష్ మాదిగ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ కుల వర్గీకరణకు పోరాటం జరుగుతున్న సందర్భంలో వర్గీకరణ కోరే వారిని బహిష్కరణ చేయాలని స్టేట్మెంట్ ను పసుల రామ్మూర్తి ఇచ్చారన్నారు. ఎస్సీ కుల వర్గీకరణకు పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగను కొట్టి చంపుతామని బహిరంగంగానే ప్రకటన చేస్తున్నారన్నారు. బహిరంగ ప్రకటన చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# తుఫాన్ కౌన్సిల్ చివరి సమావేశంతో కాంగ్రెస్ పీడ వదిలింది

- తూప్రాన్ మున్సిపల్ కు కాంగ్రెస్ చేసిందేమీలేదు
- బిఆర్ఎస్ మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్



**తూప్రాన్, జనవరి 18 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ వీరితోపాటు బిఆర్ఎస్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ గతంలో మేము సమావేశానికి లేటుగా వస్తే మాకు అనుమతులు ఇచ్చేవారు కాదని సంతకాలు చేస్తే రద్దు చేసేవారని వారు పేర్కొంటూ మున్సిపల్ లో ఏర్పాటు చేసిన చివరి ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ సంబంధించిన కౌన్సిలర్లు సమావేశం మొదలయ్యి రెండు గంటల వ్యవధి అయినా హాజరు కాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ కౌన్సిలర్లు గతంలో బి ఆర్ ఎస్ పార్టీ తరపున గెలిచి కాంగ్రెస్ లోకి వెళ్లడం జరిగిందని దీనిబట్టి గమనిస్తే కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల మధ్య పొంతన లేకపోవడం వారి అనైక్యతకు నిదర్శనమని దుయ్యబడుతూ ఎప్పుడైతే మున్సిపల్ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిందో అప్పటినుండి వివిధ వార్డుల్లో ఎక్కడి చెత్త అక్కడే అన్న చందంగా తూప్రాన్ మున్సిపల్ తయారయ్యిందని దోమలు, ఈగలు ప్రబలినా పట్టించుకోకుండా పరిపాలన విధానం కొనసాగిందని వారు మున్సిపల్ అధికార పగ్గాలు చేపట్టి ప్రజలకు వెలగబెట్టింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. కొంతమంది పెద్ద మనుషులు సంక్రాంతి పీడ దినాలు ఉన్నాయి. ప్రజలు జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని సూచనలు ఇచ్చేవారని ఇదే కోణంలో నేటి ఈ చివరి మున్సిపల్ సమావేశంతో మున్సిపల్ కార్యాలయానికి పట్టిన పీడ వదిలిపోయిందని నొక్కి వక్కాణించారు, అధికార కాంగ్రెస్ పార్టీ గత కొంత కాలంగా మున్సిపల్ ప్రజలకు చేసిన అభివృద్ధిని ప్రజలే గమనించారని పేర్కొంటూ రానున్న స్థానిక ఎన్నికల సమరంలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతూ చెంపపెట్టుగా బిఆర్ఎస్ అభ్యర్థులు నిల్చున్న ప్రతి స్థానం నుండి భారీ మెజార్టీతో ప్రజలే గెలిపిస్తారని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఇందులో 11వ వార్డు కౌన్సిలర్ బొంది అరుణ గౌడ్, కౌన్సిలర్ లావణ్య రెడ్డి, తలారి పద్మ, బైరం ఉమ ఉన్నారు.

# దీక్షల పేరుతో కేటీఆర్ డ్రామాలు

- కేటీఆర్ చేసిన స్కాములన్నీ త్వరలో బయటకు వస్తాయి
- కాంగ్రెస్ మహిళా నాయకురాలు దేవిరెడ్డి విజితారెడ్డి



**అంబర్ పేట, జనవరి 18(నిఘా న్యూస్):** తెలంగాణ ప్రజల దృష్టిని మళ్లించడానికి మాజీ మంత్రి కేటీఆర్ దీక్షల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు దేవిరెడ్డి విజితారెడ్డి ఆరోపించారు. శనివారం బర్కత్ పురాలో ఆమె మీడియాతో మాట్లాడుతూ పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ రైతుల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తూ రైతు దీక్ష చేస్తుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. 2014,2018 ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలలో ఒక్కటి కూడా బిఆర్ఎస్ అమలు చేయలేదని ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే దాదాపు 50 వేల కోట్లకు పైగా రైతుల కోసం ఖర్చు చేసిందని గుర్తు చేశారు. రైతు భరోసా పేరుతో ఈ నెల 26 నుంచి రైతుకు ఎకరాకు రూ.12 వేలు ప్రభుత్వ అందజేస్తుందని పేర్కొన్నారు. అలాగే రైతు కూలీలకు ఆత్మీయ భరోసా కింద రూ.12 వేల ఆర్థిక సహాయాన్ని అందజేస్తుందని విజితారెడ్డి తెలిపారు. 2023 ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ రైతు రుణ మాఫీని ఎత్తేసిందని, బీజేపీ రుణమాఫీ మాటే ఎత్తలేదని ఆమె ఆరోపించారు. కాంగ్రెస్ రుణమాఫీ చేస్తుంటే జీర్ణించుకోలేని బిఆర్ఎస్ బిజెపిలు పనిగట్టుకుని విమర్శలు చేస్తున్నాయని, దీనిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంకా నాలుగేళ్ల సమయం ఉందని, ఇచ్చిన అన్ని హామీలన్నిటిని నెరవేరుస్తుందని తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్ చేసిన స్కాములన్ని త్వరలోనే బయటకు వస్తాయని ఆమె పేర్కొన్నారు.

# సిపిఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం



**వైరా, జనవరి 18 (నిఘా న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు జనవరి 25 నుండి 28 తేదీ వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని, మహాసభల సందర్భంగా 25వ తేదీన గొప్ప బహిరంగ సభ జరుగుతుందని అధిక సంఖ్యలో పార్టీ సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం కోరారు. శనివారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురం గ్రామంలో సిపిఐ(ఎం) బృందం పర్యటించింది. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ సిపిఐ(ఎం) ప్రజా సమస్యల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. రైతులకు సాగునీరు, గిట్టుబాటు ధరలు కోసం, భూమిలేని నిరుపేదల సమస్యలు, కార్మికుల హక్కులు, కార్మిక చట్టాలు రక్షణకై ఉద్యమాలు కొనసాగిస్తుందని అన్నారు. నిరంతరం పేదలు, కార్మికులు, ఉద్యోగులు, కష్టజీవులు హక్కుల కోసం పోరాడుతున్నామని, ప్రజాస్వామ్యం, లౌకిక విధానం, సామాజిక న్యాయం కోసం అంకిత భావంతో ఉద్యమిస్తున్న పార్టీ సిపిఎం అని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలు పారిశ్రామిక రంగాన్ని, వ్యవసాయరంగాన్ని దివాలా తీయించాయని, విద్య, వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షలా మారిందని ఆయన అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలి డిమాండ్ చేశారు. 20వ తేదీన మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పేదలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నవారు, ప్రభుత్వ ప్రకటించిన లిస్టులో పేర్లు లేనివాళ్ళందరూ వైరా మున్సిపాలిటీ వద్దకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, శాఖా కార్యదర్శి సంక్రాంతి పురుషోత్తమరావు, పార్టీ సభ్యులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర సభలను విజయవంతం చేయండి

### గోడ పత్రికను విడుదల చేసిన సిపిఎం నేతలు




**మద్దూర్, జనవరి 18 (నిఘా న్యూస్):** ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగు సిపిఎం పార్టీ నాల్గవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి అశోక్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో వాల్ పోస్టర్లు రిలీజ్ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా పోరాడుతున్న సిపిఎం పార్టీ మహాసభలకు వామపక్ష అభిమానులు ప్రజాస్వామ్య వాదులు ప్రజలు సహకరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిన ఇంకా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డు అందివ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని విధాలుగా వెనుక బాటుకు గురవుతున్న నారాయణపేట జిల్లా అభివృద్ధి చెందాలంటే నారాయణపేటు కోడంగల్ ఎత్తిపోతల పథకాన్ని సత్వరమే ప్రారంభించాలన్నారు. కృష్ణ వికారాబాద్ రైల్వే లైన్ ను వెంటనే మంజూరు చేసి పనులను ప్రారంభించాలని అన్నారు. కేంద్రం ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షక,ప్రజా వ్యతిరేఖ విధానాలు విడాలని డిమాండ్ చేసారు. ఈనెల 25న జరిగే సిపిఎం పార్టీ బహిరంగ సభకు మద్దూరు మండల ప్రజలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, భరత్ కుమార్, కేశవులు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

### ఆక్స్ ఫర్డ్ స్కూల్లో..

# ప్రొఫైలాక్సిస్ ప్రివెంటివ్ హెల్త్ ప్రోగ్రామ్ ప్రారంభం



**హైదరాబాద్, జనవరి 18 (నిఘా న్యూస్):** ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ ప్రొఫైలాక్సిస్ ప్రివెంటివ్ హెల్త్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించినట్లు స్కూల్ కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్ తెలిపారు. ఇది ప్రాజెక్ట్ కార్ట్ బ్లాంశ్‌కి అనుబంధంగా టెక్ అవాంట్-గార్డ్(టీఏజీ), కార్ట్ బ్లాంశ్ రిజిస్టర్డ్ స్కూల్స్, ఫిషర్ మెడికల్ వెంచర్స్‌తో కలిసి చేపట్టిన ఒక పునాదిపరమైన చర్య అన్నారు. ఈ ప్రోగ్రామ్ మొత్తం పాఠశాల సముదాయం, శారీరక, మానసిక సంక్షేమాన్ని మెరుగుపర్చడానికి డిజైన్ చేయబడిన ఒక సమగ్ర యత్నం అన్నారు. ఇందులో అడోలసెంట్ హెల్త్ ప్రోగ్రామ్, ఫిజికల్ హెల్త్ కియోస్క్స్, మానసిక ఆరోగ్య మద్దతు సేవలు, కౌన్సెలింగ్ కియోస్క్స్, టెలీమెడిసిన్ సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. ముఖ్య అతిథులుగా ప్రొఫైలాక్సిస్ కు చెందిన డా.జుగల్ కిర్షోర్(ఎంబీబీఎస్, ఎంఏఎంసీ, ఎండీ-కమ్యూనిటీ మెడిసిన్, ఏఐఐఎంఎస్) వర్చువల్గా పాల్గొన్నారు. గెస్ట్ ఆఫ్ హానర్‌గా డా.మేఘనా(ర్యూమటాలజిస్ట్), డా.అపర్ణ (గైనకాలజిస్ట్) శారీరక ఆరోగ్య కియోస్క్ పరికరాన్ని ప్రారంభించి, పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఇది విద్యార్థుల ఆరోగ్యానికి, కుటుంబ సంక్షేమానికి మార్పును తీసుకొచ్చే అవకాశం కలిగిఉందన్నారు. టాగ్ సీఈఓ అలి సైత్ మాట్లాడుతూ డిజిటల్ ఇన్నోవేషన్ హోలిస్టిక్ ఎడ్యుకేషన్‌ను ముందుకు తీసుకు పోవడంలో కీలక పాత్ర పోషిస్తుందని, అలాంటి కార్యక్రమాలను మద్దతు ఇవ్వడంలో కీలకమైనదని తెలిపారు. ఈ పరికరం నివారణ ఆరోగ్య పరిష్కారాలలో ఒక అద్భుతమైన ముందడుగును సూచిస్తుందన్నారు.

# ఎల్ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నిజాంపేట్, జనవరి 18 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా దామరచెరువు వాస్తవ్యులు పోగులు విఠల్ ఆరోగ్య చికిత్స ఖర్చుల నిమిత్తం ఎల్ ఓసి అందజేసిన శాసనసభ్యులు సంజీవరెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం సహాయ నిధి పేదల కోసమేనని పేర్కొన్నారు. అలాగే సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధిదారుడికి అందే విధంగా నిరంతరం కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బ్లాక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజి రెడ్డి రాములు సెట్ మాజీ ఎంపిటిసి మన్నె కృష్ణ మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి పోగుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ మున్సిపల్ కౌన్సిల్ చివరి సమావేశం

### పలు అభివృద్ధి పనులను ఆమోదించిన కౌన్సిల్




**తూప్రాన్, జనవరి 18 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా ఎజెండాలోని పలు అంశాలను పరిగణలోకి తీసుకొని చర్చించడం జరిగింది. ఇందులో మున్సిపల్ లోని 3, 4, వార్డులలో ప్యాచ్ వర్క్ చేయుటకు, 16వ వార్డులో అండర్ డ్రైనేజీ నిర్మాణం, 2వ వార్డులోని వైకుంఠ ధామంలో సీసీ కెమెరాల ఏర్పాటు, మున్సిపల్ లోని డంపింగ్ యార్డులో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం, 7వ వార్డు అల్లాపూర్ లో సిసి రోడ్ల నిర్మాణం, 6వ, వార్డులో కల్వర్టు నిర్మాణం, 13వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టుట కోసం మున్సిపల్ కౌన్సిలర్ల అభిప్రాయ మేరకు చర్చించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిల్ల కృష్ణ, వైస్ చైర్మన్ శ్రీనివాస్, మేనేజర్ రఘువరన్, ఏఈఈ శ్రీకాంత్, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# బ్యాంకుల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

### తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి



**తూప్రాన్, జనవరి 18 (నిఘా న్యూస్):** ఇటీవల కాలంలో బ్యాంకుకు సంబంధించిన దొంగతనాలు విచ్చలవిడిగా జరుగుతున్న నేపథ్యంలో తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ బ్యాంకు మేనేజర్ లకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఎస్పి వెంక రెడ్డి మాట్లాడుతూ విపరీతంగా దొంగతనాలు జరుగుతున్నందున బ్యాంకు మేనేజర్లకు తగు జాగ్రత్తలను సూచనలను తెలిపారు. బ్యాంకుల్లో, బ్యాంకు సమీప నలుమూలల్లో కెమెరాలను బిగించుకోవాలని పగడ్బందీగా సెక్యూరిటీ గార్డ్స్ ను ఏర్పాటు చేసుకోవలసిందిగా సూచనప్రాయంగా వారితో తెలిపారు. ఈ సమావేశంలో వివిధ బ్యాంకుల మేనేజర్లు, ఎస్ఐ. శివానందం తదితరులు ఉన్నారు.

# సిఎం సహాయ నిధి అందజేసిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, జనవరి 18 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయాన్ని కోరుతూ దరఖాస్తు చేసుకున్న మల్కాజిగిరి నియోజక వర్గం నేరెడ్ మెట్, మచ్చ బొల్లారం డివిజన్ కు చెందిన 18మంది లబ్దిదారులకు, 9,11,500 రూపాయలు విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన కార్యాలయంలో సిఏఆర్ఎఫ్ కోసం ప్రత్యేక బృందం పనిచేస్తున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎల్ఓసి లను ఇప్పించే విధంగా ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అధికంగా లబ్ధి పొందిన నియోజకవర్గాలలో మల్కాజిగిరి ప్రథమ స్థానంలో ఉన్నదని అన్నారు.

## ఎంపీ ఈటలను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే

### టిఎస్ఐఐసి స్థలంలో కమ్యూనిటీ భవనం పార్కు నిర్మాణం చేపట్టాలని వినతి



**మల్లాపూర్, జనవరి 18 (నిఘా న్యూస్):** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ కాలనీ సర్వే నెంబర్ 43,44,45 లోని ఎన్ ఎఫ్ సి కంపెనీ ప్రహరీ గోడకు ఆనుకొని ఉన్న టి ఎస్ ఐ ఐ సి కి చెందిన ఖాళీ స్థలంలో స్థానికులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ పార్క్ అభివృద్ధి చేయాలని ఎంపీ ఈటల రాజేందర్ ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భగా మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం అక్కడికి వస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్, నాయకులు భాస్కర్, లక్ష్మి నారాయణ, బాబు, దుర్గయ్య వాసు, అంజి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించిన అధికారులు




**తూప్రాన్, జనవరి 18 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని వివిధ గ్రామాలలో వ్యవసాయంపై సర్వే కార్యక్రమాన్ని నిర్వహించిన మండల అధికారులు. ఇందులో భాగంగా వెంకటాయపల్లె గ్రామంలోని వ్యవసాయ యోగ్యము కానీ భూములను పరిశీలన చేసి పొందు పరిచారు. అంతేకాకుండా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల వెరిఫికేషన్, మండలంలోని కొన్ని గ్రామాలను సందర్శించి పూర్తి వివరాలను సేకరించడం జరిగిందని మిగతా గ్రామాలను మరో మారు సందర్శించి పరిశీలన చేయడం జరుగుతుందని మండల అధికారులు పేర్కొన్నారు. ఎమ్మార్వో విజయలక్ష్మి, ఎంఏఓ గంగుమల్లు, డిప్యూటీ ఎమ్మార్వో ప్రభుదాస్, ప్రత్యేక అధికారి ఆర్ ఐ.నవీన్, ఏఈఓ సింధు, పంచాయతీ కార్యదర్శి నవనీత, జూనియర్ అసిస్టెంట్ రాజు, మల్టీ పర్పస్ వర్కర్లు ఉన్నారు.

## నేడు మానుకోటలో ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ




**వలిగొండ, జనవరి 18 (నిఘా న్యూస్):** మానుకోటలో ఆదివారం జరగబోయే తెలంగాణ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీల నెరవేర్చాలని ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలాలను ఇవ్వాలని ఆయన అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమ కారులను విస్మరించకుండా తెలంగాణ సాధనలో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరిని గుర్తించాలని ఆయన కోరారు.

## శివశ్రీ ఆసుపత్రిలో మెగా వైద్యశిబిరం



**వరంగల్, జనవరి 18 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని రంగశాయిపేటలో శివశ్రీ ఆస్పత్రిని స్థాపించి 38 వసంతాలు పూర్తి చేసుకుని 39వ సంవత్సరం అడుగిడుతోంది. ఈ సందర్భంగా ఆస్పత్రి యాజమాన్యం, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా మెగా వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ క్యాంపులో 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ టి.శ్రీకాంత్, దంత వైద్యులు డాక్టర్ కమలా పుల ప్రఫుల్ల, డాక్టర్ కె.రాజేశ్వరి, డా. దామోదరాచారి వైద్య సేవలందించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ లయన్స్ క్లబ్ మొదటి జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ కె. చంద్రశేఖర్ ఆర్య మాట్లాడుతూ తాను స్థాపించిన శివశ్రీ ఆస్పత్రిని ప్రజలు ఎంతగానో ఆదరిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ కే.రాజేశ్వరి ప్రెసిడెంట్ లయన్స్ క్లబ్ ఆఫ్ ఆత్మీయ ప్రేమలత, డాక్టర్ శంకేశి కరుణశ్రీ, సెక్రెటరీ,గండి సమ్మయ్య, డైరెక్టర్, గుండెబోయిన విష్ణువర్ధన్, గుర్రపు రామచందర్, డాక్టర్ కేడల అనూష , మార్గం ప్రభాకర్, కళ్యాణి, లత, చిగిరి పూర్ణచందర్, గంగరాజు బాలరాజు, రాసవేటి వాసవ్, దత్తాత్రేయ, స్థానికులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు నగదు సాయం



**భువనగిరి, జనవరి 18 (నిఘా న్యూస్):** భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కుటుంబాలైన ఓరుగంటి నరసింహ గౌడ్, కోట ఎల్లయ్య, షేక్ మున్నాబీ పరమార్శించి, ప్రతి కుటుంబానికి 5వేలు రూపాయల చొప్పున 15వేలు ఆర్థిక సహాయం అందించిన సామాజికవేత్త, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డా.ర్యాకల శ్రీనివాస్ భవిష్యత్తులో వారి కుటుంబాలకు అండగా ఉంటానని అన్నారు. వారితో పాటు నాయకులు ఓరుగంటి రమేష్ గౌడ్, గంజి సందీప్, పండుగ కిరణ్, బొమ్మారపు బాల్ రాజు, షేక్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్లకు నామినేటెడ్ పదవులు

- పదవుల కోసం పార్టీ నేతల పైరవీలు
- టికెట్టు ఆశించి భంగపడిన నేతలకు కీలక పదవులు

**అంబర్ పేట్, జనవరి 18 (నిఘా న్యూస్):** అంబర్ పేట నియోజక వర్గానికి చెందిన అధికార కాంగ్రెస్ పార్టీ నేతలలో ముగ్గురికి నామినేటెడ్ పదవులు దక్కే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. గత ఎన్నికల్లో నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు పార్టీనే నమ్ముకొని అభ్యర్థి గెలుపు కోసం శాయశక్తుల కృషి చేశారు. ఈ క్రమంలోనే పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అనేక ఇబ్బందులు పడిన పార్టీని వీడని సదరు నేతలు నామినేట్ పదవులపై గంపెడు ఆశలు పెట్టుకుని ఉన్నారు. ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం ఇచ్చే పోస్టులలో తమకు తప్పక అవకాశం వస్తుందన్న ధీమాతో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. మరో పక్షం రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శాఖల కార్పొరేషన్లతో పాటు జిల్లా లెవెల్లోనూ పోస్టులు ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టాన వర్గం యోచిస్తుంది. మార్కెట్ కమిటీలు, గ్రంథాలయ కమిటీ, కో ఆప్షన్ సభ్యులు, ఆపరేటివ్, సహకార సంస్థలు, రైతు కమిటీలు తదితర నామినేటెడ్ పదవుల్లో నేతలకు ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ అధిష్టాన వర్గం



ఆలోచన చేస్తుంది. ఇందుకు అనుగుణంగా పేర్ల ఎంపికపై కసరత్తు మొదలు పెట్టినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో అంబర్ పేట నియోజకవర్గానికి చెందిన పలువురు సీనియర్ నాయకులు నామినేటెడ్ పదవులను దక్కించుకునేందుకు తమ వంతు ప్రయత్నాలు మొదలు పెట్టారు. మాజీ ఎంపీ వి.హనుమంతరావు, హైదరాబాద్ ఖైరతాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడు డాక్టర్ రోహిన్ రెడ్డిలా ఆశీస్సులతో నామినేటెడ్ పదవులను దక్కించు కునేందుకు నాయకులు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్, కార్యదర్శులు అజయ్ కుమార్ ,లక్ పతి యాదగిరి గౌడ్, శంభుల శ్రీకాంత్ గౌడ్, టిపిసిసి ఎస్సి సెల్ మాజీ అధ్యక్షుడు జిబి శ్యామ్ రావు , గ్రేటర్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మోత రోహిత్ ముదిరాజ్, ఓబిసి సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ కట్టెల సుభాష్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు దేవిరెడ్డి విజితా రెడ్డి, ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామ్మోహన్ రావులు నామినేటెడ్ పదవులను దక్కించుకునేందుకు ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. అయితే గత ఎన్నికల్లో అంబర్ పేట టికెట్టు ఆశించి చివరి నిమిషంలో భంగపడిన లక్ష్మణ్ యాదవ్, మోత రోహిత్ ముదిరాజ్ లకు సముచిత స్థానం కల్పిస్తామని ఎన్నికల ప్రచారానికి వచ్చిన అప్పటి టిపిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభాముఖంగా హామీ ఇచ్చారు. ఈ క్రమంలో ఈ ఇద్దరికీ నామినేటెడ్ పదవులు తప్పక వరిస్తాయని కాంగ్రెస్ కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా గత శాసనసభ ఎన్నికల్లో అంబర్ పేట నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన రోహిన్ రెడ్డి తన అనుచరులకు నామినేటెడ్ పదవులు ఇప్పించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత ఆప్తుడైన రోహిన్ రెడ్డి తన గెలుపు కోసం తమ వంతు కృషి చేసిన నేతలకు నామినేటెడ్ పోస్టులు ఇప్పించేందుకు తనదైన శైలిలో కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది.

# టెక్కలిలో పారిశుద్ధ్యం కరువు

- దుర్గంధంతో రోగాల బారిన పడుతున్న ప్రజలు
- చెత్త సేకరణలో అధికార యంత్రాంగం విఫలం



**శ్రీకాకుళం, జనవరి 18 (నిఘా న్యూస్):** టెక్కలి టౌన్ పరిధిలో చెత్త రోడ్లపై నిండిపోయి మురికి కాలువలు నిండిపోయి, డ్రైనేజీలు జామ్ అవుతూ, భరించలేని దుర్గంధం వలన ప్రజలు అంటు రోగాలు బారినపడుతున్నారు. చీకటి పడితే చాలు దోమలు మోత. కొద్దిపాటి గాలి వేస్తే చెత్తతో పరిసర వీధులు గృహాలు నిండి పోతున్నాయి.కుటుంబాలు పిల్ల పాపలతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. రికార్డు బుక్కులో ఫిర్యాదులు నమోదు చేస్తున్న కనీసం స్పందించని అధికారుల యంత్రాంగం.ఇలా అయితే స్థానిక ప్రజలు ఎవరికి, వారి సమస్య మొర పెట్టుకోవాలో అర్థం కావట్లేదని ఆందోళన చెందుతున్నారు. స్థానిక మేదర వీధి,షంభాన వీధి,జంగమ వీధి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో ప్రక్క చెత్త సేకరణ సిబ్బంది వారికి సరైనటువంటి సేఫ్టీ లేక, వాహనాలు లేక చెత్త తొలగించ లేక పోతున్నామని చెబుతున్నారు. ప్రభుత్వ మారి అర్ధ సంవత్సరం గడిచినా టెక్కలి టౌన్ లో పరిశుభ్రత పనులు నిర్వాహణలో ఎటువంటి మార్పు రాలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సరైనటువంటి చర్యలు తీసుకొని టెక్కలి టౌన్ స్వచ్ఛత హే, ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, బిజెపి స్వచ్ఛభారత్ జిల్లా కన్వీనర్ లింగరాజు డిమాండ్ చేశారు.

## టెక్కలి నవీన్ నగర్ లో నీటి ఎద్దడి

### మంత్రి అచ్చన్నాయుడుని కలిసిన కాలనీవాసులు



**శ్రీకాకుళం, జనవరి 18 (నిఘా న్యూస్):** టెక్కలి పంచాయితీ పాత జాతీయ రహదారికి అనుకొని కోత చిన్నబాబు క్వార్టర్స్ కు వెనుక భాగంలో ఉన్న నవీన్ నగర్ లో నెలకొన్న నీటి సమస్యను రాష్ట్ర మంత్రి అచ్చన్నాయుడు దృష్టికి స్థానికులు తీసుకువెళ్ళారు. నవీన్ నగర్ లో సుమారు 60 కుటుంబాలు నివశిస్తున్నాయి. వీధిలో ప్రభుత్వం సరఫరా చేస్తున్న త్రాగు నీరు కొళాయిలు లేనందున త్రాగునీటి సరఫరా లేదు. కొళాయి నీరు సరఫరా లేనందున త్రాగు నీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. వేసవి ఆరంభం నుండి కొళాయి నీరు అందక మోటార్ బావులు ద్వారా వచ్చే కొద్దిపాటి నీరు త్రాగడానికి వీలుపడక ప్రతీ ఏటా వేసవిలో నీటి కొరతతో అనేక అవస్థలు ఎదుర్కోవలసి వస్తుందని మంత్రికి విన్నవించారు.వీధికి చుట్టూ ఉన్న వీధులకు కొళాయి నీరు సరఫరా అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందన కరువైందని అన్నారు.గత ప్రభుత్వంలో మా గోడు వినే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం మంత్రి సూచన మేరకు పంచాయితీ ఈఓను కలిసి మంత్రి సిఫార్సు లేఖను అందించారు.

# ఇంచార్జ్ ఎంపీపీ ఇంకెన్నాళ్లు..?

### వైకాపా నాయకత్వం ఎంపీపీని డిక్లేర్ చేయలేని పరిస్థితిలో ఉందా..!




**బిక్కవోలు, జనవరి 18 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలంలో అసెంబ్లీ ఎన్నికల అనంతరం అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. వైకాపా ప్రభుత్వంలో వైకాపా మెజారిటీ ఎంపీటీసీలు ఉండడంతో వైకాపాకు చెందిన ఒక ఎంపీటీసీ నీ ప్రజా పరిషత్ అధ్యక్షురాలుగా ఎన్నుకోగా ఎన్నికల అనంతరం ఆమె కొన్ని కారణాల వల్ల పదవికి రాజీనామా చేయడం జరిగింది. అనంతరం వైకాపా ప్రభుత్వం ఉపాధ్యక్షుడిగా ఉన్న బుద్ధ కన్నారావుని ఇంచార్జ్ ఎంపీపీగా నియమించారు. అతనిని నియమించి సుమారు 6 నెలలు అవుతున్న ఇప్పటివరకు ఎంపీపీని డిక్లర్ చేయలేని పరిస్థితిలో వైకాపా ప్రభుత్వం ఉందంటూ పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు సొంత పార్టీలోనే అనేకమంది నాయకులు దీనిపై అనేక ఆరోపణలు చేస్తున్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలోనే మండల ఎంపీపీ పదవి ఓసి మహిళ కేటగిరి కావడం అయ్యుండి కూడా నియమించు కోలేని పరిస్థితికి వైకాపా దిగజారి పోయిందా అని మెజార్టీ ఎంపీటీసీలు ఉన్న వైకాపా బిక్కవోలు మండలంలో పట్టు కోల్పోయిందా అందుకే ఎంపీపీని డిక్లేర్ చేయలేకపోతున్నారా అనే విషయంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎమ్మెల్యేగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గెలిచిన వెంటనే పార్టీలకతీతంగా నియోజకవర్గంలోని అన్ని మండలాలు గ్రామ స్థాయి నాయకులను పార్టీలకు అతీతంగా కలుపుకుని అభివృద్ధి పథంలో ముందుకు పోతుంటే వైకాపా ప్రభుత్వం మాత్రం కనీసం మెజారిటీ ఉన్న మండలాలలో ఎంపీపీని కూడా డిక్లేర్ చేయలేని పరిస్థితిలో ఉందనేది జగమెరిగిన సత్యం అని ఇప్పటికైనా బిక్కవోలు మండలం ఇంచార్జ్ ఎంపీపీ పాలనకు స్వస్తి చెప్పి ఓసి మహిళ రిజర్వేషన్ అమలు పరచాలని స్థానికులు కోరారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**వలిగొండ, జనవరి 18 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఖాళీల భర్తీ ఆన్లైన్ లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రహీసున్నీస బేగం పత్రిక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఫిబ్రవరి 28 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పరీక్ష ఫీజు ఎస్సీ, ఎస్టీ, బీసీ, పిహెచ్సి, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు 125 రూపాయలు, ఓసి విద్యార్థులకు 200 రూపాయలు చెల్లించి ఆన్లైన్లో దరఖాస్తు చేయాలని ఆమె తెలిపారు. మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 13న ఆరో తరగతి విద్యార్థుల నుండి పదవ తరగతి విద్యార్థులకు అడ్మిషన్ కోసం ప్రవేశ పరీక్ష ఉంటుందని ఆమె తెలిపారు.

# రహదారి భద్రతపై అవగాహన సదస్సు



**నారాయణపేట, జనవరి 18 (నిఘా న్యూస్):** జాతీయ రోడ్డు భద్రత మసోత్సవాలలో భాగంగా శనివారం మక్తల్ పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్లో ఆటో, క్యాబ్, బాస్ డ్రైవర్లకు, వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ముందుగా రోడ్డు భద్రతా నియమాలకు సంబంధించిన వాల్పోస్టర్ ను ఆర్ డి ఓ రాంచందర్, డి టి ఓ మేఘా గాంధీ, పోలీస్ అధికారులు ట్రాన్స్ పోర్ట్ అధికారులతో కలిసి వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారనే ధ్యేయంగా ప్రతి నెల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని శాఖల ఆధ్వర్యంలో రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరుగుతుందని అందులో ప్రతి శాఖ నుండి రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు గురించి చర్చించి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి అని రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను హాట్స్పాట్ బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి అక్కడ సైన్ బోర్డ్స్ ఏర్పాటు, రోడ్డు మరమ్మత్తులు, స్పీడ్ బ్రేకర్లు, డంబుల్స్ ట్రిప్స్, మలుపుల దగ్గర కంప చెట్ల తొలగింపు తదితర చర్యలు తీసుకుంటున్నామని అయినా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అంటే దానికి కారణం డ్రైవింగ్ చేసే సమయంలో ట్రాఫిక్ రూల్స్ పాటించక పోవడం అని కావున ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్, రోడ్డు భద్రత నియమాలు పాటించి క్షేమంగా తమ గమ్యస్థానానికి చేరుకోవాలని సూచించారు. నారాయణపేట జిల్లాలో నేషనల్ హైవేలు 167,150 మొత్తం 81 కిలోమీటర్లు ఉండగా, స్టేట్ హైవే 38 కిలోమీటర్లు ఉన్నాయి, లాస్ట్ ఇయర్ 2024లో రోడ్డు ప్రమాదాల వల్ల మొత్తం 106 మంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది. ఈసారి అలా జరగకుండా ఈ సంవత్సరము జనవరి 1 నుంచి 31 వరకు రాష్ట్ర ప్రభుత్వం జాతీయ భద్రత మసోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో ప్రధానంగా వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రోడ్డు ప్రమాదాలు అరికట్టి ప్రజల ప్రాణాలను కాపాడడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. వాహనదారులు తగు జాగ్రత్తలు తీసుకొని వాహనాలను నడపాలని తెలిపారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణాలు ద్విచక్ర వాహనదారులు తొందరగా వెళ్లడానికి రాష్ డ్రైవింగ్ చేయడం జరుగుతుంది, అలాగే మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల చాలా మటుకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా యువత గురవుతున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ కింది ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు. వాహనదారులు అతివేగంగా ప్రయాణించరాదని, ఎట్టి పరిస్థితులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ చేస్తున్న సమయంలో సెల్ ఫోన్ మాట్లాడరాదని సూచించారు. వాహనాలను ఓవర్ టేక్ చేసే సమయంలో కుడివైపు నుండి చూసుకొని క్రాస్ చేయాలని తెలిపారు. వాహనాలలో పరిమితికి మించి ప్యాసింజర్లను, చిన్నపిల్లలను ఎక్కించుకోరాదని తెలిపారు. రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేయరాదని, ట్రిబుల్ రైడింగ్ వాహనాలు నడప రాదని, కార్ డ్రైవింగ్ చేసే సమయంలో సీటు బెల్టు తప్పనిసరిగా ఉపయోగించాలని, ముఖ్యంగా వాహనాలకు ఆర్సి, డ్రైవింగ్, లైసెన్స్ ఇన్సూరెన్స్ తగిన పత్రాలు కచ్చితంగా కలిగి ఉండాలని సూచించారు. వాహనదారులు తప్పకుండా రూల్స్ పాటిస్తే రోడ్డు ప్రమాదాలు నివారించగలుగుతామని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ పాటించక పోతే రోడ్డు ప్రమాదం జరిగి తమ కుటుంబంలో పెద్దదిక్కు కోల్పోయే అవకాశం ఉంటుంది అని తెలిపారు. డ్రైవింగ్ ఒక వ్యక్తిగత అనుభవంగా కాక సామాజిక బాధ్యతగా వాహనం నడిపే వారందరూ గుర్తించాలి రహదారి భద్రతా నియమాలను సక్రమంగా పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని డ్రైవర్లకు సూచించారు. రోడ్డు భద్రత నియమాలు పాటించి ఈ సంవత్సరంలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు డ్రైవర్లచేత రోడ్డు భద్రత నియమాలపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డిఎం హెచ్ ఓ సౌభాగ్య లక్ష్మి ఆధ్వర్యంలో మెడికల్ డిపార్ట్మెంట్ వారు వాహన డ్రైవర్లకు కంటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ రాంచందర్, సీఐలు చంద్రశేఖర్, శివశంకర్, రాజేందర్ రెడ్డి, దశ్రు నాయక్, డి టి ఓ మేఘా గాంధీ,ఎస్ఐ లు భాగ్యలక్ష్మి రెడ్డి, అశోక్ బాబు, నవీద్,కృష్ణం రాజు, వెంకటేశ్వర్లు, కుర్మయ్య, రాముడు, రాజు, రాము, రమేష్, ట్రాన్స్పోర్ట్ అధికారులు ప్రవీణ్, ఆటో, క్యాబ్ డ్రైవర్లు, తది తరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే



**పెబ్బేరు, జనవరి 18 (నిఘా న్యూస్):** రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా జరిగేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి సూచించారు. శనివారం పెబ్బేరు పర్యటనలో భాగంగా వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి రహదారి గుండా వెళ్తూ రోడ్డు విస్తరణ పనులలో భాగంగా జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణం పనులు పోల్ షిఫ్టింగ్ పనులు పర్యవేక్షించారు. పెబ్బేరు పట్టణ ఇలవేల్పు శ్రీ చౌడేశ్వరి రెడ్డి దేవి జాతర ఉత్సవాలు సమీపిస్తున్న వేళ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా బుచ్చయ్య శెట్టి



**పెబ్బేరు, జనవరి 18 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండల ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం పెబ్బేరు పట్టణ కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహించిన మండల కార్యవర్గ సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా బుచ్చయ్య శెట్టి, జిల్లా కోశాధికారిగా బుస్స రమేష్, అదనపు కార్యదర్శిగా వెంకటేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల నూతన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన బుచ్చయ్య శెట్టి మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన మండల ఆర్యవైశ్య సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండల అధ్యక్షులుగా ఎన్నికైన బుచ్చయ్య శెట్టిని మండల సంఘ సభ్యులు అభినందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు.

## పాతపట్నం డిగ్రీ కళాశాలలో జనవరి 21న ఉద్యోగ మేళా

**శ్రీకాకుళం, జనవరి 18 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లాలోని నిరుద్యోగులకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఏ),సీడాప్ సంయుక్తంగా ఈనెల 21న భారీ ఉద్యోగ మేళాను నిర్వహించనున్నాయి. ఈ మేళాలో అపోలో ఫార్మసీ, అవంతి ఫ్రోజెన్ ఫుడ్, సినర్జీస్ కాస్టింగ్ లిమిటెడ్ వంటి ప్రముఖ సంస్థలు పాల్గొని 340 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించ నున్నాయి. డిఆర్‌డిఏ పథక సంచాలకులు పి.కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం శ్రీకాకుళం గవర్నమెంట్ ఐటిఐ, పాతపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ మేళా నిర్వహించనున్నారు. సినర్జీస్ కాస్టింగ్ లిమిటెడ్ కంపెనీ ట్రైనీ టెక్నీషియన్, ఫోర్క్ లిఫ్ట్ ఆపరేటర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేస్తుంది. ఈ పోస్టులకు 18 నుండి 35 సంవత్సరాల వయసు గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సంవత్సరానికి లక్ష 70వేల జీతం లభిస్తుంది. అపోలో ఫార్మసీ 240 ఫార్మసిస్ట్, ఫార్మా ట్రైనర్ పోస్టులను భర్తీ చేయనుంది. ఫార్మసీ, ఎస్ఎస్‌సి నుండి డిగ్రీ వరకు చదివిన అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.10,500 నుండి రూ.14 వేల వరకు జీతం లభిస్తుంది. అవంతి ఫ్రోజెన్ ఫుడ్ కంపెనీ ప్యాకర్స్ పోస్టులకు మహిళా అభ్యర్థులను ఎంపిక చేస్తుంది. టెన్త్ పాస్ అయిన అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు గరిష్టంగా రూ.13,500 జీతం లభిస్తుంది.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### ఈ.ఓ.పి.ఆర్.డి శశిరేఖ



**చంద్రగిరి, జనవరి 18 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం స్వచ్చాంద్ర-స్వచ్చ దివస్ ను ఈ.ఓ.పి.ఆర్.డి శశిరేఖ,పాకాల కార్యదర్శి లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.మన ఇల్లు,పరిసరాలు,పని చేసే కార్యాలయాలో పరిశుభ్రత పాటించాలని పేర్కొన్నారు. స్వచ్చాంద్ర-స్వచ్చ దివస్ కార్యక్రమంలో భాగంగా పాకాల పంచాయతి కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిబ్బందిచే స్వచ్చాంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఏర్పాటు చేసుకోవడం, మరుగు కాలువలు శుభ్రపరుచు కోవడం ప్రతి పల్లి, పట్టణంలో క్లీన్ అండ్ గ్రీన్ పాటించడం జరుగుతోందన్నారు. ప్రతి మూడవ శనివారం పల్లెలు,పట్టణాలు, కార్యాలయాలు, పరిసరాలు శుభ్రపరుచుకోవాలని తెలిపారు. మనం ఎంత శుభ్రంగా ఉంటామో మన పరిసరాలు అంతే శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగు, సిబ్బంది, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే అరవింద్

### ఆయా అనుబంధ సంఘాల నాయకులు

**నరసరావుపేట, జనవరి 18 (నిఘా న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, నరసరావుపేట టీడీపీ కార్యాలయంలో, పట్టణంలోని ప్రధాన కూడలిలలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర టిడిపి మాజీ అధ్యక్షులు, టీడీపీ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు,రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్, రాష్ట్ర బులియన్ మార్చంట్ అధ్యక్షులు, టీడీపీ నాయకులు కపిలవాయి విజయ్ కుమార్, డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియం డెవలప్మెంట్ సొసైటీ అడ్వైజర్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మాజీ ఇన్చార్జి సభ్యులు



ఎస్.కె.జిలాని మాలిక్, టీడీపీ రాష్ట్ర మహిళ అధికార ప్రతినిధి కనుమూరు లక్ష్మి ,ముస్లిం మైనార్టీ నాయకులు మాబు, రహమాన్, మన్నాన్ షరీఫ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్త, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మీరావలి, టీడీపీ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ తాళ్లూరి కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షులు కడియాల రమేష్ బాబు, నరసరావుపేట



చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు వనమా సాంబశివరావు, చంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు మాజేటి వెంకటేష్, టిడిపి నాయకులు వాసిరెడ్డి రవి, శాఖమూరి రామ్మూర్తి, కొట్టా కిరణ్, గొట్టిపాటి జనార్దన్ బాబు,శారద, నాగజ్యోతి, ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ నాయకులతో పాటు తెలుగు యువత, తెలుగు మహిళ, అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పేదలకు ఆరోగ్య భద్రత

- మహేశ్వరం ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం చేయూత
- మహేశ్వరం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

**మహేశ్వరం, జనవరి 18 (నిఘా న్యూస్):** గ్రామాల్లో అనారోగ్యం, రోగాలతో బాధపడుతున్న వారిని గుర్తించి ప్రభుత్వ సహాయం అందేలా స్థానికంగా ఉండే నాయకులు కృషి చేయాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో 27 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలకు ఆరోగ్య భద్రత పెరిగిందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న రోగులను ముందే గుర్తించి ఆస్పత్రుల్లో చేర్పితే ముందే ఆర్థిక సహాయం (ఎల్ ఓ సి) లెటర్ ఆఫ్ క్రెడిట్ అందిస్తామని కిచ్చెన్న సలహా ఇచ్చారు. పేద, మధ్య తరగతి ప్రజల కోసం ఎన్ని కోట్లు ఖర్చు అయినా కాంగ్రెస్ ప్రభుత్వం భరించేందుకు సిద్ధంగా ఉందని లబ్ధిదారులతో కేఎల్ఆర్ అన్నారు. పేదలకు వరంగా మారిన



సీఎంఆర్ఎఫ్, ఆరోగ్యశ్రీ సేవలు, వైద్య సౌకర్యాలను ప్రజలందరికీ తెలియజేయాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బొక్క జంగారెడ్డి, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులతో పాటు ఆయా గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే నివాళులు

**చంద్రగిరి, జనవరి 18 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి 29వ వర్ధంతి సందర్భంగా, స్థానిక నాయకులు సమక్షంలో శనివారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పాకాల జడ్పిటిసి నంగా పద్మజా, బాబు రెడ్డిలు,పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా



ఆ మహనీయునికి పాకాలలో ఘన నివాళి అర్పించాము. ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు ప్రభంజనం, అదొక సంచలనం అని పేర్కొన్నారు. తెలుగువాడి విశ్వరూపం, వెండితెరపై రారాజుగా వెలుగొందారని, రాజకీయాల్లో మహా నాయకుడిగా రాణించారని, తెలుగుదనానికి ప్రతిరూపంగా నిలిచారని తెలిపారు. తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైందని అన్నారు. సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లని నినదించారు. ఈ కార్యక్రమంలో బోయపాటి నాగరాజ నాయుడు, టీ.జే ప్రవీణ్ కుమార్, మందలపు వెంకటేష్ బాబు, డి.మోహన్ నాయుడు, పల్గున కుమార్, వెంకటాద్రి నాయుడు, ఎన్.వి.ప్రసాద్, బొల్లినేని మహేష్ కుమార్, మధు నాయుడు, ఈశ్వర్ చౌదరి, సావిత్రి, చాముండేశ్వరి, రావిళ్ల మోహన్, రాజా, సురేష్, ఉమాపతి, కాలభైరవ, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి రైతు బీమా చెక్కు అందించిన ఎమ్మెల్యే



**పెబ్బేరు, జనవరి 18 (నిఘా న్యూస్):** రైతు భీమా రైతులకు కొండంత ధీమా అందిస్తోందని ఎమ్మెల్యే అన్నారు. పెబ్బేరు మండలం బునియాదిపురం గ్రామానికి చెందిన సువార్త మృతి చెందారు.రైతు బీమా పథకం కింద రూ.5 లక్షలు మంజూరయ్యాయి. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రూ.5 లక్షల బీమా చెక్కును సువార్తమ్మ కుమారుడు శ్యాంసుందర్ కు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి అన్నం అందించే రైతు అకాల మరణం చెందితే రైతు కుటుంబానికి చేయూతగా ఉండటానికి దేశంలో ఎక్కడా అమలు లేని రైతు భీమా చెక్కును అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. రైతు భీమా స్కీం ఇండియాలోనే లేదు, రైతు అకాల మరణం చెందితే అది ఆక్సిడెంట్ ఐనా, అనారోగ్యం ఐనా, ఆత్మహత్య ఐనా వాళ్ల కుటుంబానికి 5 లక్షల చెక్కు ఎటువంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతు కుటుంబ సభ్యులకి ఇస్తున్నామని, వాళ్ల కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, యుగంధర్ రెడ్డి, బీరం రాజశేఖర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంగరాయి రాజేష్ శ్యాంసుందర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రాయవరం పోలమ్మ జాతర ఏర్పాట్లపై సమీక్ష

### ఈనెల 21నుండి శ్రీ పోలమ్మ జాతర మహోత్సవాలు

**మండపేట, జనవరి 18 (నిఘా న్యూస్):** కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గం రాయవరం మండలం రాయవరం గ్రామంలో ఈనెల 21వ తేదీన జరుగు శ్రీ పోలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల భక్తులకు ఏ విధమైన ఆటంకం కలగకుండా ఏర్పాట్లపై పోలీసులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండపేట రూరల్ సీఐ పి.దొర రాజు, రాయవరం ఎస్సై డి సురేష్ బాబు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జాతరలో ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, కమిటీ సభ్యులు కూడా భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని, జాతరలో ఎటువంటి అశ్లీల నృత్యాలు , అసభ్యకర కార్యక్రమాలు లేకుండా సాంప్రదాయ కార్యక్రమాలు ఏర్పాటు చేసుకుని జాతర జరుపు కోవాలని కమిటీ సభ్యులకు సూచించారు. అంతేకాకుండా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని సోమేశ్వరం-మాచవరం సెంటర్, లొల్ల-రామవరం రోడ్డు, తొస్సిపూడి -అనపర్తి వంటి ప్రధాన



కూడళ్ళ వద్ద ట్రాఫిక్ డైవర్షన్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, 21వ తేదీ మధ్యాహ్నం నుండి 22వ తేదీ ఉదయం వరకు రాయవరం మీదుగా వెళ్లే వాహనాలు పోలీసు వారు సూచించు డైవర్షన్ మీదగా వెళ్లవలసి ఉంటుందని దానికి ప్రజలు కూడా సహకరించాలని పోలీసు అధికారులు కోరారు.

## పొగ మంచు వీడితేనే రోడ్డుపైకి రండి

### గజ గజ వణికిస్తున్న చలి: చలి మంటలు కాపుకుంటున్న యువత



**ఘట్ కేసర్, జనవరి 18 (నిఘా న్యూస్):** సాయంత్రం 6 అయ్యిందంటే చాలు చలి మొదలవుతుంది. చలి తీవ్రతకు తట్టుకోలేక యువకులు సైతం గజగజ వణుకుతున్నారు. ఒకప్పుడు వృద్ధులు చలిమంటలు కాపుకునేవారు కానీ ఇప్పుడు వృద్ధులే కాదు యువకులు సైతం చలికి తట్టుకోలేక చలిమంటలు వేసుకుంటున్నారు. ఇది ఇప్పుడున్న పరిస్థితి. కాలం మారుతున్న కొద్ది, ప్రకృతి కూడా మారుతుంది. సాయంత్రం 6 నుండి ఉదయం 9 గంటల వరకు చలి వ్రత ఉంటుంది. ఒక్కొక్క రోజు పొగమంచుతో రోడ్లన్నీ కప్పుకపోయి, వాహనదారులకు అంతరాయం కలుగుతుంది. ఏది ఏమైనా పొగ మంచు తగ్గిన తర్వాతే రోడ్లపైకి వాహనదారులు రావాలని, సాయంత్రం, ఉదయం సమయాలలో చలి మంటలు వేసుకోవడం ఆరోగ్యానికి మంచిదేనని పెద్దలు సూచిస్తున్నారు.

## విస్తృతంగా వాహన తనిఖీలు



**నారాయణపేట, జనవరి 18 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కోస్గి పట్టణ కేంద్రంలో ఏ ఎస్ ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వివాహనాలు నడపరాదు, మైనర్ డ్రైవింగ్ చేయరాదని చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వరాదని తెలిపారు. వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు ఉండాలని, నెంబర్ ప్లేట్లు లేకపోతే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఏఎస్ ఐ తెలిపారు.

## నాగారంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**నాగారం, జనవరి 18 (నిఘా న్యూస్):** సామాజిక న్యాయం ప్రజా సంక్షేమం అనే సిద్ధాంతంపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైందని మేడ్చల్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్ గౌడ్ అన్నారు. నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకొనినాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీలో మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షులు కొండ జంగారెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం ఎన్టీ రామారావు ఎంతో కృషి చేశారని తెలుగువారి ఆత్మగౌరవం కాపాడిన వ్యక్తి నందమూరి తారక రామారావని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు మల్లేష్ యాదవ్ నాయకులు రాములు యాదవ్, రుద్రగోని రామచందర్ గౌడ్ నిరుగొండ సతీష్ బాబు శివానంద్ కొండ సుజాత ఉమాశంకర్ గౌడ్ అన్నం రాజు శ్రీనివాస్ సాయి నాగార్జున సాయి గౌడ్ రంగారావు కౌన్సిలర్ వెంకటరెడ్డి మాదిరెడ్డి యాదిరెడ్డి శ్రీరాములు సాంబమూర్తి గౌడ్ ఉత్తిష్ణ కోటేశ్వరరావు రామయ్య బ్రహ్మం చౌదరి సదా తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల పని తీరుతో ప్రభుత్వానికి మంచి పేరు రావాలి

## మండల అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

**పలమనేరు, జనవరి 18 (నిఘా న్యూస్):** ప్రభుత్వానికి మంచి పేరును తీసుకువచ్చేలా అధికారుల పనితీరు ఉండాలని పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి సూచించారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలన్నారు. వి.కోట ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఆయన అన్ని శాఖల మండల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారి అధికారులను అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మొదటగా వ్యవసాయ శాఖ,ఉద్యాన శాఖ, పట్టు పరిశ్రమ శాఖ, ఆర్డబ్ల్యూఎస్, ఉపాధి హామీ, విద్యుత్,గృహ నిర్మాణ శాఖ, ఇరిగేషన్, రెవెన్యూ పంచాయతీరాజ్, ఆరోగ్య శాఖ, వైద్య పశు వైద్య, విద్యాశాఖ,స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.



పెండింగ్ లో ఉన్న భవనాలు,నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ప్రణాళికలు, రెవిన్యూ సదస్సులలో అందిన అర్జీల ఆన్ లైన్ అంశం,ప్రభుత్వ సబ్సిడీ పథకాలు, లబ్ధిదారుల గుర్తింపు, పెండింగ్ పనులు, బిల్లులు అదేవిధంగా సకాలంలో రైతులకు ట్రాన్స్ఫార్మర్ల పంపిణి తదితర అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. అర్హులైన లబ్ధిదారులకు భవిష్యత్తులో ప్రతి పథకం పారదర్శకంగా అందేలా అధికారులు చూడాలని ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా ప్రజాప్రతినిధులతో అధికారులు సమన్వయం చేసుకొని మండల అభివృద్ధికి దోహదపడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రధానంగా తాగునీటి సమస్య తలెత్తకుండా మండల, జిల్లా పరిషత్ నిధులను ఉపయోగించి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విద్యాశాఖలో ఖాళీలను గుర్తించి ప్రభుత్వానికి విన్నవిస్తామని తెలిపారు. ఇక వైద్య శాఖలో స్టాఫ్ నర్స్, ఏఎన్ఎంల సమస్య లపై కలెక్టర్ తో చర్చిస్తామని తెలిపారు. సమీక్ష సమావేశంలో ఎంపీడీవో ఈశ్వరన్, తహసిల్దార్ పార్వతమ్మ, ఆర్డబ్ల్యూఎస్ డీఈ స్టాలిన్, ఏపీవో గౌరీ శంకర్, పిఆర్ ఏఈ శ్రీనివాసులు, ఏపీఎం లావణ్య, మెడికల్ ఆఫీసర్ మాధవితో పాటు మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు రామచంద్ర నాయుడు,పార్టీ అధ్యక్షులు రంగనాథ్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, నాయకులు చౌడప్ప, సోమశేఖర్, విశ్వనాథ్, జనసేన మండలాధ్యక్షులు బాబులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజల సొమ్ము భద్రతకు భరోసా బ్యాంకులు

## రాచకొండ పోలీస్ కమిషనరేట్ బ్యాంకు అధికారులతో సిపి సమీక్ష

**మల్కాజిగిరి, జనవరి 18 (నిఘా న్యూస్):** బ్యాంకు దోపిడీలు, దొంగతనాల వంటి నేరాలను సీసీ టీవీ, కెమెరాలు ఇతర ఆధునిక టెక్నాలజీ తోడుతో నివారించవచ్చు అని రాచకొండ పోలీస్ కమిషనర్ సుదీర్ బాబు పేర్కొన్నారు. రాయపర్తి, బీదర్ మంగళూరులో ఇటీవల జరిగిన బ్యాంక్ దోపిడీ సంఘటనల నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో ముందస్తు నేరనివారణ చర్యలలో భాగంగా బ్యాంకులకు తగిన విధంగా భద్రత కల్పించడానికి బ్యాంకుల పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టడానికి బ్యాంకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు భద్రతాపరమైన ఏర్పాట్ల గురించి శనివారం నెరేడ్ మెట్ లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో సిపి సుధీర్ బాబు అన్ని రకాల బ్యాంకుల ప్రధాన అధికారులు ఇతర సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగం అనేది సొసైటీ మనుగడకు పలు రకాల వ్యాపార వాణిజ్య కార్యకలాపాల గమనానికి మూలస్తంభం వంటిదని పేర్కొన్నారు. ప్రజలు తమ కష్టార్జితాన్ని ఎంతో నమ్మకంతో బ్యాంకులో దాచుకుంటారని వ్యాపార వాణిజ్య కార్యకలాపాల ద్వారా తమ ఎదుగుదల కోసం బ్యాంకులపైనే ఆధారపడతారని వై తెలిపారు. అటువంటి బ్యాంకులకు తమ వంతు బాధ్యతగా తగిన రక్షణ కల్పించడానికి పోలీసుశాఖ చేస్తున్న దైనందిన పెట్రోలింగ్ గస్తీ విధులలో భాగంగా బ్యాంకుల పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడం జరుగుతోందని పేర్కొన్నారు. అయితే రాయపర్తి, బీదర్ మంగళూరులో ఇటీవల జరిగిన బ్యాంక్ దోపిడీ సంఘటనలు బ్యాంకుల భద్రత, బలహీనతలను బయటపెట్టాయని, పోలీసు శాఖ ఎన్ని భద్రతాపరమైన చర్యలు చేపడుతున్నప్పటికీ, తమవంతుగా గస్తీ విధులు నిర్వహిస్తున్నప్పటికీ





బ్యాంకులు పాటిస్తున్న పాతకాలపు లోపభూయిష్టమైన భద్రతాపరమైన ఏర్పాట్లు అజాగ్రత్త చర్యల మూలంగా కొన్ని బ్యాంకు దోపిడీల వంటి నేరాలు పునరావృతం అవుతున్నాయని కమిషనర్ తెలిపారు. ఇటీవలి ఘటనల నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలోని 489 బ్యాంకులను తమ అధికారులు సందర్శించి భద్రతా చర్యలను సమీక్షించినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి యాదాద్రి రాజేష్ చంద్ర ఐపీఎస్, డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డిసిపి మల్కాజ్గిరి పద్మజ ఐపిఎస్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, డీసీపీ ఎస్ఓటి 1 రమణా రెడ్డి, డిసిపి ఎస్ఓటి 2 మురళీధర్, ఏసీపీ ఐటీ సెల్ నరేందర్ గౌడ్, ఏసీపీ సీసీఆర్బి రమేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహానికి జమాల్ ఖాన్ నివాళులు

**విఆర్ పురం, జనవరి 18 (నిఘా న్యూస్):** ఆంధ్రుల ఆరాధ్య నటుడు యుగపురుషుడు, నటరత్న నందమూరి తారక రామారావు అని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎన్టీఆర్ 29వ వర్ధంతి సభలో కొనియాడారు. వి ఆర్ పురం మండలం రేకపల్లి జంక్షన్లో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహం వద్ద శనివారం పూలతో అలంకరణ చేసి నూతనంగా తీర్చిదిద్ది నారు. వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా జమాల్ ఖాన్ను ఆహ్వానించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జమాల్ ఖాన్ మాట్లాడుతూ తొమ్మిది నెలల కాలంలోనే ప్రాంతీయ తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీని ఓడించి ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన ఏకైక వ్యక్తి నందమూరి అని అన్నారు. భాషా ప్రాంతీయతత్వం తెలుగు తేజం ఉట్టిపడేలా పార్టీని బలోపేతం చేసి బలహీన వర్గాలకు కూడా రాజకీయ అవగాహన కల్పిస్తూ యువతలో చైతన్యం నింపిన చైతన్య మూర్తి నందమూరి తారక రామారావు అన్నారు. ఆనాటి ఇందిరాగాంధీ పాలనలో ఎదురు తిరిగే ధైర్యం ఎవరికీ లేని సమయంలో హక్కులకై పోరాడి తెలుగు వాడి సత్తా ఏమిటో చూపించారని ఎన్నో సంక్షేమ పథకాలు, ప్రజలకు పాలన సౌలభ్యం కల్పించారని మునసబు కరణాల అవినీతి వ్యవస్థను కూకటివేళ్లతో పీకి వేసి నూతన మండల రెవెన్యూ వ్యవస్థను స్థాపించిన గొప్ప ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని అన్నారు. త్వరలో తమ ట్రస్ట్ ద్వారా ఒక అంబులెన్స్ ను ఏర్పాటు చేస్తున్నానని. మరి కొద్ది రోజుల్లో నాలుగు విలీన మండలాల్లో ఒక్కో మండలానికి ఒక్కో అంబులెన్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం జెకెసి టి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విఆర్ పురం మండలంలో ఇటీవల మృతి చెందిన



పెద్దమట్టపల్లి గ్రామస్తులు పోషాలు, అన్నవరం గ్రామానికి చెందిన కారం బొజ్జి, పోచవరం గ్రామానికి చెందిన కనకారెడ్డి, గుర్రంపేటకు చెందిన పూనం వెంకయ్య బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అనంతరం కూనవరం మండలంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ వర్ధంతి సభలో జమాల్ ఖాన్ పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నందమూరి గెటప్పులో వేషధారణ చేసిన సవలం రాజులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. హాజరైన కార్యకర్తలకు పులిహోర స్వీట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాళ్ళ రంగారారెడ్డి, మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు, బ ర నరేష్, సిద్దు మాజీ మండల అధ్యక్షులు మల్లికార్జునరావు, గ్రామ పెద్దలు సరఫరాజ్, బొర్ర నరసింహారావు, ఆది, రాంబాబు, కూనవరం నాయకులు ఎడవల్లి భాస్కర్, షరీఫ్, బరపాటి ప్రకాష్, ఉమా మహేశ్వరరావు, పోడియం అప్పారావు, మాజీ సర్పంచ్ సునీత, గడేసుల రంజిత్ కుమార్, రసూల్, చింతూరు పి సాల్మన్ రాజు పాల్గొన్నారు.

# తెలుగువారి విశ్వరూపం ఎన్టీఆర్

## ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన నాయకులు

**బెల్లంకొండ, జనవరి 18 (నిఘా న్యూస్):** యుగపురుషుడు, విశ్వ విఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా బెల్లంకొండ బీసీ సెల్ అధ్యక్షుడు గుంజ గంగారావు ఆధ్వర్యంలో చంద్రాజుపాలెం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి



అర్పిస్తున్నాను. ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు. ప్రభంజనం. అదొక సంచలనం. తెలుగువాడి విశ్వరూపం. వెండితెరపై రారాజుగా వెలుగొందారు, రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారు. తెలుగుదనానికి ప్రతిరూపంగా నిలిచారని అన్నారు. రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు పిఎస్కే మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైంది.సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు' అన్న సూక్తిని మొదటి సారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని ఆయన అన్నారు.మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజా గంగారావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది, స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త,స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆ మహానాయకుని స్మృతికి నివాళులర్పిద్దాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో అధికారం అంటే పేదల జీవితాలు మార్చేందుకు వచ్చిన అవకాశం" అని నిరూపించిన ఎన్టీఆర్ ఆశించిన సమ సమాజాన్ని సాధించుకుందాం. ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామని, తెలుగు జాతిని నెంబర్ వన్ చేసేందుకు కంకణ బద్ధులై ఉన్నామని తెలుపుతూ కోట్లాది హృదయాల్లో కొలువైన నందమూరి తారక రామారావు నిత్యస్ఫూర్తి. తన నటనా కౌశల్యంతో తెలుగు జాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన ఘనత ఎన్టీఆర్. నటుడిగా తనని ఆదరించిన ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీని స్థాపించి రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా కేవలం 8 నెలల్లో అధికారంలోకి వచ్చి ఎన్నో సంస్కరణలు చేపట్టారు. మహిళాలకు ఆస్తిలో సగం వాటా హక్కు కల్పించి వారికి ఆర్థిక సామాజిక గౌరవం కల్పించి మహిళ సంక్షేమం కొరకు విశేష కృషి చేసారు. 2 రూ.లకే కిలో బియ్యం, రేషన్ వ్యవస్థ ను ప్రవేశపెట్టి పేదప్రజల గుండెల్లో దేవుడై నందమూరి తారక రామారావు నిలిచారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వర్ల వెంకటేశ్వర్లు చంద్రాజుపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు ఓర్చు రాంబాబు బెల్లంకొండ సర్పంచ్ జ్యోతి సముద్రం వన్నాయపాలెం సర్పంచ్ వెంకటస్వామి గుడిసె కొండయ్య తమ్మిశెట్టి వెంకటగిరి ఉప్పు శీను తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువారి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన ఎన్టీఆర్

### నందమూరి తారక రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే నల్లమిల్లి నివాళులు





**బిక్కవోలు, జనవరి 18 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలోనే నాలుగు మండలాలలోనూ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ముందుగా పలు మండలాలలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం పేదవారికి రోగులకు పాలు పండ్లు తదితర పౌష్టికాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి కీర్తిని ప్రపంచ స్థాయికి వ్యాపింపజేసిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని ఆయన నట జీవితంలో, రాజకీయ జీవితంలోను మకుటంలేని మహారాజు అని పేదవారికి కిలో రూపాయికి బియ్యం అందించిన తొలి నాయకుడు ఆయనే అని ప్రతి ఒక్కరూ ఆయన్ని ఆదర్శంగా తీర్చుకుని ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన ఎన్ డి ఏ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## డోర్నకల్ లో ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు



**డోర్నకల్, జనవరి 18 (నిఘా న్యూస్):** తెలుగు జాతి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పి, తెలుగు చలన చిత్రాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, బడుగు బలహీన హరిజన గిరిజనుల ఆశాజ్యోతిగా తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా సేవలందించిన మహనీయుడికి ఘన నివాళులు అర్పించిన ఎన్టీఆర్ అభిమాన సంఘ నాయకులు బిక్కసాని రామకృష్ణ అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి అభిమాన సంఘ నాయకులు అభిమానులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిక్కసాని రామకృష్ణ మాట్లాడుతూ,విశ్వ విఖ్యాత నట సార్వభౌమ ప్రజల ఆరాధ్య నటుడు ఎన్టీఆర్ అన్నారు.. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి గ్రామాలను మండలాలను ఏర్పాటుచేసి అన్ని రంగాల కులాలకు రాజకీయంగా ఎదిగే విధంగా కృషి చేశారని తెలిపారు. రెండు రూపాయలకి కిలో బియ్యం, పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అని రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వీరన్న, రావూరి మోహన్ రావు ,శీలం శ్రీనివాస్, తాళ్లూరి హనుమాన్, యడమకంటి రవి, మల్లం అనిల్, రామకోటి, రహీం, సత్యం, రమేష్, జనార్ధన్, బోడ హరిలాల్, గాజుల వేణు, భాస్కర్, నరేందర్, కుటుంబరావు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### మాజీ సర్పంచ్ ఎల్లయ్య



**భువనగిరి, జనవరి 18 (నిఘా న్యూస్):** వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పెంచికల్ పహాడ్ గ్రామ మాజీ సర్పంచ్ ఎల్లయ్య కోరారు. భువనగిరి మండల పరిధిలోని పెంచికల్ పహాడ్ గ్రామంలో రెవరెండ్ జాన్ ప్రసాద్ పాస్టర్,బెతిస్తా చర్చ్ హెూప్ హాప్ మెరిస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంపునకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ క్యాంపులో ప్రతి ఒక్కరు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్నందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 100 మందికి పైగా వైద్య శిబిరంలో పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యాదయ్య డాక్టర్స్ విభికా ప్రియదర్శని బృందం పాస్టర్ విక్టర్ పాస్టర్ జాన్స్ పాస్టర్ డానియల్ సుర్వి సంపత్ గౌడ్ పాల్గొన్నారు.

## కురుమలను కురుబ,కురువలుగా గుర్తించాలి

### బీసీ కమిషన్ చైర్మన్ కు వినతి పత్రం సమర్పించిన సంఘం ప్రతినిధులు



**అంబర్ పేట, జనవరి 18 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్,కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్ లకు కురుమ పేరు మార్పు గురించి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షుడు కోశిక శ్రీనివాస్ కురుమ, వర్కింగ్ ప్రెసిడెంట్ వన్నాడి రమేష్ కురుమ, తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం నాయకులు దయ్యాల శ్రీనివాస్ కురుమ, రాష్ట్ర నాయకులు గనం నరసింహ కురుమ, వ్యవస్థాపక అధ్యక్షులు ముత్త సంపత్ కురుమ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ సమాజంలో అత్యంత జనాభా కలిగి ఉన్న కురుమలు గత 60 సంవత్సరాలుగా, సామాజికంగా, ఆర్థికంగా, రాజాకీయంగా ఎలాంటి గుర్తింపు లేకుండా జీవనం సాగిస్తున్నారన్నారు. కురుమ సామాజిక వర్గానికి సరైన విద్య విధానం లేకపోవడం వలన మాది పలాన కులం అన్న కానీ పట్టించుకోక పోవడం వల్ల, ఒకొక్క జిల్లాలో ఇంకొక రకంగా పిలువడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. గొర్రెమేకల పెంపకం వృత్తి దారులకు చీకటి రోజులు పోయి వేలుగు నింపే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీసీ కమిషన్ కురుమలను కురుబ/కురువలుగా మార్పు చేసి గుర్తించాలని వారు విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్ లు తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. బీసీ కమిషన్ కు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



**ఉప్పల్, జనవరి 18 (నిఘా న్యూస్):** ఆర్టీసీ బస్సు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కోటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.ఉప్పల్ నల్లచెరువు కట్ట వద్ద వరంగల్ హైవేపై పండ్ల దుకాణాల వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉప్పల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో గుర్తు తెలియని వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. మృతి చెందిన వ్యక్తి 25 సంవత్సరాల వయసు ఉంటుందని, ఎడమ చేతి పై మధు అని పుట్టుమచ్చ ఉంది.మృతి చెందిన వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టినట్లయితే స్థానిక ఉప్పల్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని కోరారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

### కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో సంఘటన





**కాప్రా, జనవరి 18 (నిఘా న్యూస్):** అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందిన సంఘటన కుషాయి గూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. నగరానికి చెందిన సచిన్ సత్యనారాయణ ప్రైవేటు ఉద్యోగి అతని భార్య స్నేహ (22) గతేడాది డిసెంబర్ 11వ తేదీన నాగార్జున నగర్ కాలనీలోని 5 వ వీధిలో ఉన్న భాస్కర చారి ఇంట్లో అద్దెకు దిగారు. భాస్కరాచారి మొదటి అంతస్తులో అద్దెకుంటున్న వారి ఇంటి నుండి శనివారం దుర్వాసన రావడంతో ఇంటి యజమాని వెళ్లి చూడగా స్నేహ మృతి చెంది వుంది. మృతదేహం కుళ్ళిన స్థితిలో ఉంది. వెంటనే ఆయన పోలీసులకు ఫిర్యాదు చేయగా కుషాయిగూడ ఏసిపి మహేష్, సిఐ జి.అంజయ్య, ఎస్సై నిర్మల వెంకన్నలు సంఘటన స్థలానికి వెళ్లి క్లూస్ టీం డాగ్ స్క్వాడ్ సహకారంతో పలు ఆధారాలు సేకరించినట్లు పోలీసులు పేర్కొన్నారు. మృతురాలు స్నేహ సత్యనారాయణ 2022 లో ప్రేమించి వివాహం చేసుకున్నారని ఇంటి యజమాని ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీస్ సిఐ అంజయ్య తెలిపారు. భర్త పరారీలో ఉండడంతో పలు అనుమానాలకు తావిస్తోందని ఆయన చెప్పారు. భర్త సత్యనారాయణది నగరంలోని రాజమౌలా కాగా మృతురాలు స్నేహ కాప్రాలోని గాంధీనగర్ అని తెలిసిందని సిఐ పేర్కొన్నారు.

## ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ దివస్

### తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య



**తిరుపతి, జనవరి 18 (నిఘా న్యూస్):** ప్రతి మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర – స్వచ్ఛ దివస్ లో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తుడ ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అన్నారు. శనివారం తిరుపతి పట్టణాభివృద్ధి శాఖ కార్యాలయంలో స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రతి పల్లె, పట్టణంలో తమ ఇంటితో పాటు, పరిసరాల్లో క్లీన్ అండ్ గ్రీన్ పాటించడం జరుగుతోందన్నారు. దీనివల్ల చాలావరకు వ్యాధులు రావడం తగ్గిందన్నారు. ప్రతి మూడవ శనివారం పల్లెలు, పట్టణాలు, కార్యాలయాలు, పరిసరాలు శుభ్రపరుచుకోవాలని తెలిపారు. ఇందులో భాగంగానే తుడ కార్యాలయంలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం ప్రతి రోజు పరిసరాల పరిశుభ్రత కోసం సమయం కేటాయిస్తానని, స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ, చేసి కార్యాలయ ఆవరణంలో ఉన్న పిచ్చి మొక్కలను, చెత్తను సిబ్బందితో కలిసి శుభ్రపరిచి, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ వెంకట నారాయణ, ఎస్.ఈ.కృష్ణారెడ్డి, ఈ.ఈ. రవీంద్ర, ప్లానింగ్ అధికారి దేవి కుమారి, ఉద్యాన శాఖ అధికారి మాలతి, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి నగరపాలక సంస్థలో స్వచ్ఛ దివస్



**తిరుపతి, జనవరి 18 (నిఘా న్యూస్):** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ ఎన్.మౌర్య ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ స్వయంగా పొరక పట్టి అధికారులు, సిబ్బంది తో పరిసరాలను శుభ్రం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటామని అధికారులు, సిబ్బంది కమిషనర్ తో కలసి ప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఏప్రిల్ 2025 లోపు ఇంటింటి చెత్త సేకరణ 100 శాతం నిర్వహించేలా చేయడం, అక్టోబర్ 2025 లోపు చెత్తకుప్పలు లేకుండా చేయాలన్నదే స్వచ్ఛాంధ్ర స్వచ్ దివస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. అందులో భాగంగానే మన ఇల్లు, మన ఆఫీసు,మన పరిసరాలు శుభ్రం చేస్తున్నామని అన్నారు. ఆఫీసు లో మరుగు దొడ్లు, ట్రీటెడ్ వాటర్ సరఫరాకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హసీమ్, డి.ఈ.లు, సూపరింటెండెంట్, తదితరులు పాల్గొన్నారు.




## సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయండి

**హైదరాబాద్ జిల్లా గజిటెడ్ ఉద్యోగుల సంఘం డైరీని ఆవిష్కరించిన కలెక్టర్**

**హైదరాబాద్, జనవరి18 (నిఘా న్యూస్):** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రధాన పాత్ర వహించాలని హైద్రాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి అన్నారు. శనివారం హైదరాబాద్ జిల్లా గజిటెడ్ ఉద్యోగుల సంఘం-2025 సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగ పడే సంక్షేమ పథకాలు అమలు చేయడంలో గెజిటెడ్ ఉద్యోగులు తమ వంతు కృషి చేయాలని ఆయన కోరారు. ప్రజలకు, ప్రభుత్వానికి ఉద్యోగులు వారధి లా పనిచేయాలని రాష్ట్ర గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఉద్యోగులు చిత్త శుద్ధి తో కృషి చేయాలని ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గెజిటెడ్ ఉద్యోగులందరు ప్రభుత్వ పథకాలను ప్రజలకు ఎప్పటి కప్పుడు సంసిద్ధులుగా ఉంటారని, ఉద్యోగులందరు ప్రభుత్వనికి అన్ని వేళల సహ కరిస్తుంటామని, చిత్త శుద్ధితో పనిచేస్తు, ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.బి.కృష్ణ యాదవ్ మాట్లాడుతూ ఉద్యోగుల సహకారంతో, అన్ని సంక్షేమ పథకాలను అమలు పరచుటలో జిల్లా కలెక్టర్ ఆదేశాలను సారం మన జిల్లా అధికారులు ముందున్నారని, కలెక్టర్ ప్రోత్సాహంతో ముందు మరింత రెట్టింపు ఉత్సాహంతో పని చేసి మన జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానం వచ్చేటట్లు పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్ జీవోస్ సెంట్రల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, బి.శ్యాం, జగన్మోహన్రావు పరమేశ్వర్ రెడ్డి సుజాత హైదరాబాద్ కార్యదర్శి ఖాదర్ ఆశన్న డాక్టర్ ఎన్ సురేందర్, కోటాజి ఎన్జీలరెడ్డి వెంకట రమణారెడ్డి శ్రవణ్ కుమార్ శ్రీరాములు డాక్టర్ రమేష్ డాక్టర్ సందీప్ పసుపులేటి శ్రీనివాస్ ప్రభాకర్ డాక్టర్ సునీత జోషి టీఎన్జీవో జిల్లా నాయకుడు విక్రమ్. వివిధ డిపార్ట్మెంట్ల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల... ఆయుధ కర్మాగారాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు



**చింతూరు, జనవరి 18(నిఘా న్యూస్):** చత్తీస్గడ్ రాష్ట్రంలో నిన్న, సుక్మా-బీజాపూర్ సరిహద్దులో ఎన్కౌంటర్ తర్వాత, ఆ ప్రాంతాన్ని పరిశోధించడంలో సైనికులు పెద్ద విజయం సాధించారు. సుక్మా డి ఆర్ జి సైనికులు నక్సలైట్ సొరంగం కనుగొన్నారు. సుక్మా బీజాపూర్ సరిహద్దు ప్రాంతంలో ఉన్న తుమ్రైల్, తాల్పేరు నది మధ్య నక్సలైట్ల డంప్ను డిఆర్జి సుక్మా సైనికులు స్వాధీనం చేసుకున్నారు. నక్సలైట్లు ఆయుధాలు, పేలుడు పదార్థాల తయారీకి అవసరమైన సామాగ్రి కోసం సొరంగం నిర్మించారు. నక్సలైట్లు కొత్త టెక్నాలజీని అవలంబించడం ద్వారా సైనికులకు హాని చేయాలని ప్లాన్ చేస్తున్నారు. నక్సలైట్లు బాంబుల తయారీకి గాజు సీసాలు ఉపయోగిస్తున్నారు. సొరంగం నుంచి ఆయుధాల తయారీ యంత్రం, ఎలక్ట్రిక్ వైర్, బాటిల్ బాంబు, భారీ మొత్తంలో నక్సల్స్ డంప్ మెటీరియల్ స్వాధీనం చేసుకున్నారు.

## మందకృష్ణను కొట్టి చంపుతామన్న నేతలపై ఫిర్యాదు

- మాల మహానాడు అధ్యక్షుడు పసుల రామ్మూర్తి పై చర్య తీసుకోండి
- షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు
- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నర్సింహ మాదిగ



**షాద్నగర్, జనవరి 18 (నిఘా న్యూస్):** ఎస్సీ వర్గీకరణ కోసం అహర్నిశలు పాటుప డుతూ నేడు లక్ష్య సాధన దిశగా సాగుతున్న సమయంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధినేత మందకృష్ణ మాదిగను కొట్టి చంపుతామంటూ ప్రకటనలు గుప్పిస్తున్న రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు పసుల రామ్మూర్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు పెంటనుల నరసింహ మాదిగ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో పసుల రామ్మూర్తిపై ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం ఫిర్యాదు చేశారు. పోలీస్ స్టేషన్లో మహిళా ఎస్సై సుశీలకు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నరసింహ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగను కొట్టి చంపుతామంటూ బహిరంగ ప్రకటన చేసిన వ్యవహారం పత్రికల్లో కూడా ప్రచురింపబడిందని దీనిపై ప్రభుత్వం చట్టరీత్యా చర్య తీసుకుని మందకృష్ణ మాదిగ ప్రాణాలు కాపాడాలని నరసింహ మాదిగ కోరారు.

## ఫోటోలకు పోజులు కాదు
# ఫలితాలు కావాలి

- మంత్రులు ఎంపీలకు ర్యాంకులు ప్రకటించి క్లాస్ పీకిన చంద్రబాబు
- మంత్రులు ఎంపీల మధ్య మరింత సమన్వయం పెరగాలి
- ప్రభుత్వ కార్యక్రమాలపై సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేయాలి



**అమరావతి, జనవరి18 (నిఘా న్యూస్):** రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంపీల పని తీరుపై ప్రకటించిన ర్యాంకుల్లో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి 7వ స్థానంలో నిలిచారు. అమరావతిలో శుక్రవారం సాయంత్రం రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర మంత్రులు, టీడీపీ పార్లమెంట్ సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ సోషల్ మీడియా వినియోగంలో విఫలం అయ్యారని మండిపడి, రాష్ట్ర మంత్రులు, ఎంపీలకు క్లాస్ పీకీ, తనకు కావాల్సింది ఫోటోలు, ఫోజులు కాదు ఫలితాలని తేల్చిచెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలపై సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయాలని సిఎం ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న 53 శాతం అనుకూల ఓటింగ్ను 60శాతానికి తీసుకొని వెళ్లాలన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధుల సాధనకు ఎంపీలు, రాష్ట్ర మంత్రుల మధ్య సమన్వయం పెరగాలన్నారు. ఎమ్మెల్యే తప్పుచేస్తే ఇన్చార్జి మంత్రులదే బాధ్యత అని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఇన్చార్జి మంత్రులకు చెప్పి పరిష్కరించాలి అన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇన్చార్జి మంత్రి సమన్వయంతో పని చేయాలన్న సిఎం ఆదేశించారు. ఎంపీలకు పార్టీ సమావేశాల కంటే ఇతర పనులు ఎక్కువ అయ్యాయా అంటూ సీఎం ఆగ్రహం వ్యక్తం చేస్తూ టీడీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీకృష్ణదేవరాయులును ప్రశ్నించారు. ఇన్చార్జి మంత్రులు, ఎంపీలు జిల్లాల వారీగా పనితీరు ఆధారంగా రాంక్యులు ప్రకటించిన సిఎం. సిఎం ప్రకటించిన ర్యాంకుల్లో తొలి 3స్థానాల్లో కృష్ణా, చిత్తూరు, ఎన్టీఆర్ జిల్లాలు కాగా, సిఎం ప్రకటించిన ర్యాంకుల్లో చివరి 3స్థానాల్లో కడప, అల్లూరి, తూ.గో.జిల్లాలున్నాయి. సామాజిక మాధ్యమాల్లో చివరి స్థానంలో నంద్యాల ఎమ్మెల్యే, మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ నిలిచారు.

## జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ విధానం అమలు చేయాలి

- జర్నలిస్టుల రైల్వే పాస్, ప్రత్యేక రక్షణ చట్టం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటుపై వినతి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి జర్నలిస్టు సంఘాల విజ్ఞప్తి



**హైదరాబాద్, జనవరి 18 (నిఘా న్యూస్):** మీడియా రంగంలో పనిచేసి పదవీ విరమణ పొందిన జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ విధానం అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలు జర్నలిస్టు సంఘాలు విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(ఐఎఫ్ డబ్ల్యూజే)జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు ఎల్గొయి ప్రభాకర్ తదితరులు శనివారం కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. మీడియా రంగంలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన పాత్రికేయులకు వృద్ధాప్యంలో ఎటువంటి సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి జర్నలిస్టుల కోసం పెన్షన్ స్కీం అమలు చేస్తామని గతంలో కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి స్వర్గీయ సుష్మాస్వరాజ్ హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు. జర్నలిస్టులకు ఒకే విధమైన జాతీయ పెన్షన్ స్కీం అమలు చేయాలన్న డిమాండ్ దేశవ్యాప్తంగా జర్నలిస్టు సంఘాల నుంచి వస్తున్నదని అన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ పరిధిలో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల రైల్వే పాస్ లు, ప్రత్యేక రక్షణ చట్టం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు వంటి పలు సమస్యలను వారు ప్రస్తావిస్తూ, ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రిని కోరారు. అదే విధంగా హౌసింగ్ సొసైటీల ప్రభుత్వ స్థలాలు ఇవ్వొద్దని ఇటీవల సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని వారు గుర్తుచేస్తూ, కోర్టు తీర్పు వల్ల జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. జర్నలిస్టులను ఇతర ఉన్నత వర్గాలతో పోలుస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం బాధాకరమని, దీనిపై కేంద్ర ప్రభుత్వం స్పందించి కోర్టు తీర్పు నిబంధన నుంచి జర్నలిస్టులకు మినహాయింపు లభించే విధంగా చర్యలు తీసుకుని జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలకు న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు. మంత్రి కిషన్ రెడ్డి స్పందిస్తూ, జర్నలిస్టులకు పెన్షన్ స్కీం అమలు చేసే అంశాన్ని కేంద్ర సమాచార ప్రసారాల మంత్రితో చర్చించి పెన్షన్ స్కీం అమలుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా హౌసింగ్ సొసైటీలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అంశం న్యాయ శాఖ పరిధిలో ఉన్నందున, దీనిపై కేంద్ర న్యాయశాఖ మంత్రితో మాట్లాడతానని మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు.

## త్వరలో రెవెన్యూ డివిజన్గా పెబ్బేరు మున్సిపాలిటీ

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**పెబ్బేరు, జనవరి 18 (నిఘా న్యూస్):** పెబ్బేరు మున్సిపాలిటీ రెవెన్యూ డివిజన్గా మారనుందని, దానికి సంబంధించి త్వరలోనే ప్రభుత్వం జీవోను విడుదల చేయనుందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. శనివారం ఆయన శ్రీరంగాపూర్, పెబ్బేరు మండలాల్లో పర్యటించి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా శ్రీరంగాపూర్ మండలం తాటిపాముల గ్రామంలో రూ.70లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రూ.18లక్షల వ్యయంతో పాఠశాలలో అదనపు గదుల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కంబాళాపూర్, షేరుపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. శ్రీరంగాపూర్ మండలకేంద్రం నుంచి రంగవరం నుంచి ఫార్మేషన్ రోడ్డు నిర్మాణ పనులు, కేజీబీవీ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం పెబ్బేరు మున్సిపాలిటీలో ఇటీవల ప్రారంభమైన రోడ్డు విస్తరణలో భాగంగా డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. పట్టణంలోని 1వ వార్డులో ఆర్వో ప్లాంటును ప్రారంభించారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని పీహెచ్సీ ముందు కొత్తగా నిర్మించిన షాపింగు కాంప్లెక్స్ను, సెంట్రల్ లైటింగ్ సిస్టం, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్లను, సుభాష్ చౌక్ నుండి పీజేపీ కెనాల్ వరకు రోడ్డు,డివైబర్ల నిర్మాణ పనులను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ జనవరి 26గణతంత్ర దినోత్సవ నాటి నుంచి మరో నాలుగు పథకాలను అమలు చేస్తున్నామని రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు,ఇల్లు లేని నిరుపేదలకు అందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నామని చెప్పారు. అదేవిధంగా త్వరలో తాటిపాముల గ్రామ శివారులోనే ఒక పెద్ద ఇండస్ట్రియల్ రాబోతుందని,వనపర్తి నియోజకవర్గానికి స్పోర్ట్స్ స్కూల్, పెబ్బేరు పట్టణంలోని పీహెచ్సీ స్థానంలో 30 బెడ్ హాస్పిటల్ నిర్మాణానికి ఈ నెల 23న హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేయనున్నారని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ, వైస్ ఛైర్మన్ కర్రెస్వామి, కౌన్సిలర్లు అక్కమ్మ, పార్వతి,సుమతి, పద్మ, ఎల్లస్వామి, చిన్నఎల్లా రెడ్డి, పెబ్బేరు మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ ఛైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నేతలు రాములు యాదవ్,శ్రీహరి రాజు,నరేందర్ రెడ్డి, పార్వతమ్మ, వెంకటయ్య,బీరం రాజశేఖర్ రెడ్డి,వాసుదేవారెడ్డి,దయాకర్ రెడ్డి,రంజిత్ కుమార్, దిలిప్ కుమార్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కరెంటు షాక్ తో అన్నను చంపిన తమ్ముడు

**నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**




**తూప్రాన్, జనవరి 18 (నిఘా న్యూస్):** తూప్రాన్ సర్కిల్ శివంపేట మండలం నానుతండా గ్రామంలో చందర్ అనే వ్యక్తికి ఇద్దరూ కొడుకులు శంకర్ 28, గోపాల్ 22అయితే ఇద్దరు అన్నదమ్ములకు గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి, గోపాల్ ఈ మధ్యలో ఒక దొంగతనం కేసు లో జైల్ నుండి విడుదల అయ్యాడు అయితే పాత గొడవలు మనసులో పెట్టుకుని నిన్న రాత్రి ఇద్దరు అన్నదమ్ములు కలిసి నిద్ర పోయాక అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో తమ్ముడు గోపాల్ లేచి రెండు వైర్ లను ఒకటి చేతికి ఒకటి కాలికి చుట్టి స్విచ్ ఆన్ చేశారు. దీనితో తన అన్న గట్టిగా అరవడంతో ముందు గదిలో నిద్ర పోతున్న తండ్రి చందర్ అకస్మాత్తుగా లేచి తలుపులు తెరవని గోపాల్ ని పిలిచాడు తక్షణమే గోపాల్ డోర్ ఓపెన్ చేసి తన తండ్రినీ నెట్టివేసి పారిపోయాడు అప్పటికే శంకర్ చనిపోవడం జరిగింది. ఈ హత్య కేసులో ప్రధాన నిందితుడు అయినా గోపాల్ ను చాకచక్యంగా పగడ్బందీ వ్యూహంతో పట్టుకోవడం జరిగిందని ఇతన్ని రిమాండ్ కు పంపించడం జరుగుతుందని సిఐ రంగాకృష్ణ పేర్కొన్నారు.

## 400 ఏండ్ల నాటి... రంగాపూర్ శివాలయాన్ని పదిల పరచాలి

**పురావస్తు పరిశోధకులు డా.ఈమని శివ నాగిరెడ్డి**



**పెబ్బేరు, జనవరి 18 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న బ్రిడ్జి రంగాపూర్ లోని ఓటిగుడిని పరిరక్షించాలని పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బి.రామచంద్రారెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు శనివారం ఆలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వనపర్తి సంస్థానానికి చెందిన జనంపల్లి రంగారెడ్డి 400సంవత్సరాల క్రితం విజయనగర వాస్తు శిల్ప శైలిలో శివాలయాన్ని నిర్మించాడని,ఆలయ గోడలు ద్వారా శిల్పాలపై అనేక పౌరాణిక శిల్పాలు ఆకర్షణీయంగా తీర్చిదిద్దబడి నాయని, ఆలయ శిఖరంపై కప్పులభాగం వరకు కూలిపోయిందని, చారిత్రక ప్రాధాన్యత గల ఈ ఆలయాన్ని పునరుద్ధరించాలనీ గ్రామస్తులకు శివ నాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెన్నెల సాహిత్య అకాడమీ అధ్యక్షులు ముచ్చర్ల దినకర్, కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యులు డాక్టర్ బై రోజు శ్యాం సుందర్ పడే సాయి, కరుణాకర్ రెడ్డి,అద్దంకి రవీంద్ర, గ్రామస్తులు మందడి చిరంజీవి,బాపనపల్లి రమేష్,ఆలేటి జానీ,జల్ల విష్ణు,బాలకృష్ణ, శాంతమ్మ, సాయన్న తదితరులు పాల్గొన్నారు

## హిందువులు... విగ్రహాలను దేవుళ్ళ సజీవ రూపంగా భావిస్తారు

**శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి**





**బాలాపూర్, జనవరి 18 (నిఘా న్యూస్):** హిందువులు దేవాలయాలలోని విగ్రహాలను కేవలం విగ్రహంగానే కాకుండా సజీవ దేవుళ్ళ సజీవరూపంగా భావిస్తారని శ్రీ శ్రీ అంబాత్రేయ క్షేత్రం పీఠాధిపతి శ్రీశ్రీ ఆదిత్య పరాశ పరాశ్రీ స్వామి అన్నారు. శనివారం బాలాపూర్ మండలం మీర్పేట్ జిల్లెల్ గూడలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యుల మేరకు ఆయన ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆలయ నిర్మాణానికి కావలసిన పలు సూచనలు సలహాలు చేశారు. దేవస్థాన కమిటీ వారు స్వామివారిని అడిగిన సందేహాలను నివృత్తి చేస్తూ, కొన్ని క్రతువులను వేద పండితులు, ఆచార్యుల వారు చేస్తారని, యంత్ర ప్రాణ ప్రతిష్ట మాత్రం సన్యాసులు ఋషులు చేయాల్సి ఉంటుందన్నారు. స్వామివారు మాట్లాడుతూ మన వంశానికి, వారసత్వానికి మనం ఆస్తులు ఇచ్చినట్టుగానే మన ఆచార వ్యవహారాలను, కట్టుబాట్లను ప్రసాదింప చేయాలని ఆయన సూచించారు. ఆర్యవైశ్య సమాజం పవిత్రంగాను శుచిగాను, శుభ్రతతో ఉంటారని, సమాజంలో వారి విలువ ఉన్నతంగా ఉంటుందని అన్నారు. యంత్రం ప్రాణ ప్రతిష్ట చేసినప్పుడు సనాతన ధర్మంలో మనకు సూచించిన విధంగా యంత్రానికి ప్రాణ ప్రతిష్ట చేస్తే ఆలయ కాంతి, మహత్యం కొన్ని వేల సంవత్సరాల వరకు విరజిల్లుతుందని అన్నారు. ప్రాణ ప్రతిష్టకు ముందు ఆ విగ్రహాన్ని ఉపయోగించరని, ప్రాణ ప్రతిష్ట ద్వారా విగ్రహంలోనికి ప్రాణశక్తిని ప్రవేశ పెట్టిన తర్వాతనే పూజా కైంకర్యాలు చేపడతారని అన్నారు. ఎప్పుడైతే విగ్రహం ప్రాణ ప్రతిష్టగా జరుగుతుందో అప్పటినుండి ఆ విగ్రహంలోకి దైవం వస్తుందని హిందూ పురాణాలు, శాస్త్రాలు చెబుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థపతి వెంకటరెడ్డికి, కమిటీ పెద్దలకు ఆలయ నిర్మాణంలో ఆగమ శాస్త్ర పరంగా అనుసరించవలసిన పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సీపీఎస్టీలు, కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పేట మున్సిపాలిటీలో.. సుందరీకరణ పేరున
# 40 లక్షల లూటికి స్కెచ్..?

- ఈ నెల 27తో ముగియనున్న పాలకమండలి గడువు
- ప్రజా ధనం దుర్వినియోగం పై విచారణ జరపాలి
- గ్రాడ్యుయేట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు దొంత్ల వెంకట్

**సంగారెడ్డి, జనవరి 18(నిఘా న్యూస్):** ప్రజల కష్టాలను తీర్చేవారు పాలకులని అందరు అనుకుంటే పొరపాటే అంటున్న పట్టణ ప్రజలు. సదాశివపేట పాలక వర్గం రోజు రోజుకు అభివృద్ధి పేరున కొత్త కొత్త ఎత్తుగడలతో భారీగా ప్రజ ధనం దుర్వినియోగం చేయుటకు కుట్రలు పన్నుతున్నారని రాష్ట్ర గ్రాడ్యుయేట్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు దొంత్ల వెంకట్ ఆరోపించారు. ప్రజలు కల్పించిన అధికారంను దుర్వినియోగం చేయుటకు స్కెచ్ వేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు పట్టణంలో అనేక సమస్యలతో రోజు కుస్తీలు పడుతున్న పాలకులు పట్టించు కొక పోవడం విచారం వ్యక్తం చేశారు. ఈ నెల 27తేదీతో మున్సిపల్ పాలకవర్గం పాలన ముగుస్తోందని, హడావిడిగా సుందరికరణ చేయాల్సిన అవసరం ఏముందాని ప్రశ్నిచారు. ఓ వైపు సదాశివ పేటలో అభివృద్ధి ఆమడ దూరంలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణం అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు నిధులు తెచ్చమని పాలకులు తెల్పిన ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నవని పేర్కొన్నారు. పాలకుల దృష్టి సమస్యలపై ఉండాలని, దుబారా ఖర్చుపై కాదని తెలిపారు. సమస్యలపై దృష్టిపెట్టాలేని పాలక వర్గం నిధుల దుబారా ఖర్చు చేయటం ఏమిటన్నారు. పాలక వర్గంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. నిధుల దుబరా ఖర్చుపై కమిషనర్ ఇంజనీర్ అడిగినా పొంతన లేని సమాధానం తెలుపటం ఎంత వరకు సమంజసమని పేర్కొన్నారు. గతంలో స్టడీ టూర్ పేరున లక్షల ఖర్చుకు తేర లేపారని నేడు సుందరీకరణ పేరున మరో దోపిడి భారీ కుట్రలు చెర్మన్ అపర్ణ పాటిల్ పూనుకోవటం తగదని పేర్కొన్నారు. సంవత్సర కాలంలో ఏమి అభివృద్ధి పనులు చేశారో ప్రజలకు తెలుపలన్నారు. మున్సిపాలిటీ లో నెల రోజులుగా శానిటేషన్ వర్కర్స్ జీతాలు ఇవ్వటంలో పాలక వర్గం విఫలం చెందిందని తెలిపారు. నేడు ఆడవిడిగా 40లక్షలు ఎవరి అభివృద్ధి కోసం ఖర్చు పెడు తున్నారన్నారు. గత పాలక చెర్మెన్ బడ్జెట్ ఆ మోదించిన సరైన నిధులు లేవని, నిరాకరణ చేసిన విషయం పాలకులకు తెల్సినా, మళ్ళీ ఆ పనులకు కొత్త కాంట్రక్ట్ ఇచ్చి మరో ఎత్తుగడకు తెర లేపటం ఏమిటన్నారు. వారం రోజుల్లో పదవి కాలం ముగుస్తుందని ఐనా మున్సిపల్ సుందరీకరణ ఎవరి లబ్ధి కోసమని పేర్కొన్నారు. ఒకే గదిలో



సమావేశ మందిరం వుడ్వర్క్స్, ఫ్లయి వుడ్ చైర్స్, విద్యుత్ అలంకరణ, ఏసీ ఫిట్టింగ్ల 5లక్షల ఖర్చు అవుతుందని, కానీ పాలక వర్గం ఒకే గదిలో 40లక్షల ఖర్చు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. వారం రోజుల్లో చెర్మెన్ అపర్ణ పాటిల్ పదవి ముగియనున్నదని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఈ మున్సిపల్ సుందరీకరణ పనులపై సమగ్ర విచారణ చెపట్టాలని పేర్కొన్నారు. పాలకులు పట్టణ స్వచ్ఛత, రోడ్డుల సక్రమంగా ఉండేలా నిర్వహణ, పారిశుధ్యం పనులపై దృష్టి ఉండేలా చర్యలు ఉండాలని పేర్కొన్నారు. గడిచిన ఏడాది కాలం నుంచే అనేక ఆరోపణలు ఎదుర్కొన్న పాలక వర్గం తీరుపై పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలధనం దుర్వినియోగం కాకుండా జిల్లా ఉన్నత అధికారులకు రాష్ట్ర మున్సిపల్ కమిషన్కు పిర్యాదు చేయనున్నామని పేర్కొన్నారు.


## సర్టిఫికెట్స్ పోయినవి

నేను ఎల్ఎన్ మూర్తి తండ్రి సోమేశ్వర్ రావు నివాసం హౌసింగ్ బోర్డు సంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్రం. సంగారెడ్డి పట్టణంలోకి ఆటోలో ప్రయాణిస్తుండగా ఆ ఆటోలో నా ఒరిజినల్ ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్స్ పోయినవి. ఎవరికైనా లభించినచో ఈ క్రింది నెంబర్ సంప్రదించగలరు.

ఫోన్ నెంబర్ : 8885042345


Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com